بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadr.in

సంపుటి: **10**
సంచిక : **48**

వార్షిక చందా 600/-రూ॥

**27 నవంబర్ 2025 క్రీ, శ. 27 నబువ్వత్ ఇఖా 1404 హి, శ.**
**06 జమాదిఉస్సాని 1447 హి,ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయం సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## ఖుర్ఆన్ బోధనలు

فَاجۡتَنِبُوا الرِّجۡسَ
مِنَ الۡاَوۡثَانِ وَاجۡتَنِبُوۡا
قَوۡلَ الزُّوۡرِ ۝
﴿سُوۡرَۃُ الۡحَجِّ:31﴾

**అనువాదం:** అపవిత్రమైన విగ్రహముల నుండి దూరముండుడు. అబద్ధములాడకుము.

(హజ్:31)

ఆకాశవాణి ప్రక్షాళణలో నైపుణ్యవంతుడు అవతారపురుషుడే,అతని సన్నిహిత్యములో ఉంటు మానవుడు త్వరితగతిలోనే వాస్తవాన్ని,కల్పితాలను వేరుచేయగలడు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

సాధారణముగా ఇచట ఉద్భవించు ప్రశ్నఏమనగా:ఈ విధముగా షైతాన్ సంభాషణలు దైవవాణి వలే అధికముగా జరిగినచో, ఆకాశవాణులపై నమ్మకం కోల్పోవడం జరుగుతుంది. అంతే గాకుండ ఏఆకాశవాణి పై కూడ విశ్వాసం నిలువజాలదు. ఎందుకనగా మసీహ్ లాంటి దృడసంకల్పం గల ప్రవక్తకు ఇలాంటి సంఘటణలు ఎదురైనప్పుడు సాధారణ మానవుల పరిస్థితి ఎలా ఉండును. ఇట్టి పరిస్థితిలో ఆకాశవాణి కీడును తలపించిన దగును. అందుకు సమాదానం ఏమనగా: ఈ విషయంలో నిరాశ చెందవలసిన అవసరం లేదు. ప్రపంచములో దేవుని సహజసిద్ధ శాసనము ప్రకారం ప్రతి విలువైన వస్తువుతో అల్పమైన వస్తువు వేలుగు చూడును. మనం జాగ్రతగా పరిశీలించినట్లయితే ఒక ముత్యం సముద్రం నుండి లబించినచో,మరో ముత్యం మానవుడు రూపకల్పన చేసినది లబించును. కల్పిత ముత్యములు గలవని నాణ్యమైన ముత్యముల క్రయ విక్రయములు వదిలేశారా? అలానే ఎవరికైతే అల్లాహ్ దివ్యదృష్ఠిని ప్రాసాదించుతాడో అతడు ఒక చూపులోనే నాణ్యతగల, కల్పితములుగల వాటిని గుర్తించగలడు. కావున ఆకాశవాణి ప్రక్షాళణలో నైపుణ్యవంతుడు అవతారపురుషుడే,అతని సన్నిహిత్యములో ఉంటు మానవుడు త్వరితగతిలోనే వాస్తవాన్ని, కల్పితాలను వేరుచేయగలడు. ఓసజ్జనులారా! ఓసప్సంచాలకులారా! సమయస్పూర్తితో, జాగ్రతగా ఇందులో పాదము మోపగలరు. మరియు అల్లాహ్ నుండి కల్గు స్వచ్ఛమైన దైవవాణిలో ఈక్రింది చిహ్నములు ఉండునని తప్పక గుర్తుంచుకొనగలరు. (1) ఎప్పుడైతే మానవుని హృదయము పాపముల నుండి పరిశుభ్రమై,స్వశ్ఛమైన నీటి ప్రవాహంవలే అల్లాహ్ సన్నిదిలో చేరునో అప్పుడే దైవవాణి పరంపర ప్రారంభమగును. దీనిని గూర్చి హదీసులో ఇలా గలదు: ఖుర్ఆన్ ఆవేధ భరిత సమయంలో అవతరించ సాగేను, కావున మీరు కూడ అన్వేషణ దృక్పదంతో పఠించగలరు. (2)స్వచ్ఛమైన ఆకాశవాణి తనతో ఒక అనుభూతిని, ఆస్వాదాన్ని కల్గియుండును. అజ్ఞానంలో కూడ విశ్వాసాన్ని కల్గించును. ఒక ఉక్కు మేకు వలే మనస్సులో పాతుకపోవును. దాని భావము సృష్టముగా, సరళమైనదిగా నుండును. (3) స్వచ్ఛమైన ఆకాశవాణిలో ఒక ఘనత, గంభీరత నుండును. మరియు పటిష్ఠత, శక్తివంతముగ, గౌరవప్రధమైన వచనాలతో హృదయంపై ఆవిర్భవించును. కాని షైతాన్ వాణి దోపిడిదారుల , నపుంసకుల, ఆడవారిల సన్నని శబ్దములో అవతరించును. ఎందుకనగా షైతాన్ దోపిడిదారి, నపుంసకుని, ఆడవారి స్వభావం గలది. (4)స్వచ్ఛమైన ఆకాశవాణి అల్లాహ్ శక్తి ప్రభావమును తనలో కల్గి యుంటుంది.అంతేగాక అందులో భవిష్యవాణులు కూడ ఉండును. అవి తప్పక పూర్తి అగును. (5)స్వచ్ఛమైన ఆకాశవాణి ప్రతిరోజు మానవుడిని పావనుడిగా తీర్చిదిద్దుతుంది. అదేవిధముగా అంతర్గత మలినాల నుండి, అప విత్రముల నుండి పరిశుభ్రపరిచి సద్గుణములను పెంపోందిస్తుంది. (6) మానవుని అంతరంగిక శక్తులన్ని స్వచ్ఛమైన ఆకాశవాణిని స్వీకరించును. ఆ శక్తులన్నింటిపై ఒక క్రొత్త, తేజోవంతమైన కాంతి ఉద్భవించడం వలన తనలో ఒక మార్పును తిలకించును. అంతేగాక అతని పూర్వపు జీవితము అంతమొంది నూతన జీవితము ఆరంభమగును. అది మానవ శ్రేయస్సుకు దోహదపడుటకు కారణమగును. (7)స్వచ్ఛమైన ఆకాశవాణి ఒకే వచనంతో ముగిసిపోదు,ఎందుకనగా అల్లాహ్ వఛనములు ఒక పరంపరను కల్గియుండును. అల్లాహ్ చాలా మృదు స్వభావం గలవాడు ఎవరి వైపునకు శ్రద్ధ చూపునో అతనితో సంభాషించునను. అంతేగాక అతని ప్రశ్నలకు సమాదానమును ఇచ్చును. ఒకే సమయంలో, ఒకే ప్రాంతములో మానవుడు తన ఆరోపణలన్నింటికి సమాధానములు పొందగలడు. ఒక్కోక మారు ఆ సంభాషణలలో ఎడబాటు కూడ వచ్చును.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

❁ عَنِ ابۡنِ مَسۡعُوۡدٍ رَضِیَ اللّٰہُ عَنۡہُ عَنِ النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ قَالَ : اِنَّ الصِّدۡقَ یَھۡدِیۡ اِلَی الۡبِرِّ ۔ وَاِنَّ الۡبِرَّ یَھۡدِیۡ اِلَی الۡجَنَّۃِ ، وَاِنَّ الرَّجُلَ لَیَصۡدُقُ حَتّٰی یُکۡتَبَ عِنۡدَ اللّٰہِ صِدِّیۡقًا ۔ وَاِنَّ الۡکِذۡبَ یَھۡدِیۡ اِلَی الۡفُجُوۡرِ ، وَاِنَّ الۡفُجُوۡرَ یَھۡدِیۡ اِلَی النَّارِ ، وَاِنَّ الرَّجُلَ لَیَکۡذِبُ حَتّٰی یُکۡتَبَ عِنۡدَ اللّٰہِ کَذَّابًا ۔

■హజ్రత్ ఇబ్నే మస్‌వూద్ రజి యల్లాహు అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. సత్యము సత్కార్యమువైపు తీసుకవెళుృతుంది. సత్కార్యము స్వర్గము వైపు నడిపిస్తాయి. ఏ మానవుడైతే ఎల్లప్పుడు సత్యము పలుకుతాడో అతడు అల్లాహ్ దృష్టిలో సత్యవంతుడని లిఖించబడుతాడు. అసత్యం పాపము, చెడు, ద్రోహం వైపు నడిపిస్తుంది. పాపము, చెడు, ద్రోహం నరకం వైపు తీసుకవెళ్ళుతాయి. కావున ఏ మానవుడైతే ఎల్లప్పుడు అసత్యం పలుకుతూ ఉంటాడో అతడు అల్లాహ్ దృష్టిలో అబద్ధీకుడు అని లిఖించబడుతాడు. **(బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ ఖౌలల్లాహ్ అత్తఖూల్లాహ్ వకూనూ మఅ స్సాదిఖీన్)**

❁ عَنِ الۡحَسَنِ بۡنِ عَلِیٍّ رَضِیَ اللّٰہُ عَنۡھُمَا قَالَ حَفِظۡتُ مِنۡ رَسُوۡلِ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ ، دَعۡ مَا یُرِیۡبُکَ اِلٰی مَالَا یُرِیۡبُکَ ، فَاِنَّ الصِّدۡقَ طُمَانِیۡنَۃٌ وَالۡکِذۡبَ رِیۡبَۃٌ ۔

హజ్రత్ హసన్ బిన్ అలీ రజి యల్లాహు అన్‌హు ఇలా తెలిపారు. నాకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఉపదేశం చాలా బాగా గుర్తున్నది. అదేమనగా సంకోచింసదగిన విషయాలను వదిలి వేయుము. సంకోచము కంటే ఖచ్చితమై నమ్మకమును ఎంచుకొనుము. ఎందుకనగా నమ్మకమును కల్గించు సత్యము సంతృప్తిని చేకూర్చును. అబద్ధము ఆందోళన మరియు చింతనకు కారణ మగును. **(బుఖారి కితాబుల్ బుయూ, బాబ్ తఫ్సీరు ష్షుబ్‌హాత్, తిర్మిజి, అబువాబుల్ ఖియామతి) (హదీఖతుస్వాలిహీన్..697)**

### 130 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 130 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్ కొరకు 26,27,28 డిశంబర్ 2025 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ పవిత్ర సభలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సభతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక మహాసభ అన్ని

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినటు వంటి భవిష్యవాణి. ఇందుకు అనుగుణముగానే అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసిన తరువాత ఇస్లాం పునరుద్ధరణకు చెందిన ఒక నూతన శతకం ప్రారంభమైనది. వారి (అ) మరణం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ కూడ ప్రారంభమైనది.

---

ఇప్పుడు ఇక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ ద్వితీయ శక్తి వెలువడడం కోసం ఏకమై ప్రార్థనలు చేయండి మరియు అన్ని దేశాలలోని పుణ్య పురుషులు ఏకమై ప్రార్థనలు చేయండి అని సూచించారు. హుజూర్ (అ) ఈ విషయాన్ని ప్రస్తావించుతున్న సమయంలో భారతదేశం లేదా భారతదేశంలోని ప్రాంతాలలో మాత్రమే అహ్మదియ్య జమాఅత్ ఉన్నది. కొంత మంది అహ్మదీయులు మాత్రమే ఇతర దేశాలలో ఉన్నారు.

---

కావున మనం ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉండాలి. ఖిలాఫత్ వ్యవస్థను కొనసాగించడం కోసం అన్ని రకాల త్యాగాలు చేయడంకై సిద్ధముగా ఉండాలి. మనం ఈ విధముగా సిద్ధపడినప్పుడే ప్రళయదినము వరకు మనం ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండగలం. మన సంతానం కూడ అనుసంధానమై ఉంటుంది మరియు ఖిలాఫత్ అనుగ్రహం నుండి అనుగ్రహాలను పొందుతూ ఉంటుంది.

---

ఒకసారి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఈ అంశంను గూర్చియే అనగా బహుశా ఒకానొక కాలంలో రాజరికపు వ్యవస్థ రావచ్చును అని ఒక వ్యాసాన్ని వ్రాసారు. ఈ విషయం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హుకు తెలియగా, వారు రజి ఈ విషయాన్ని చాలా కఠినముగా ఖండించారు. పదే పదే ఖండిస్తూ వచ్చారు. ఆపై ఇలా అన్నారు. అహ్మదియ్య జమాఅత్‌లో ఆధ్యాత్మికత మరియు నిష్పాపరత ఉన్నంత కాలం రాజరికపు వ్యవస్థ జనించదు.

---

నేడు ప్రపంచంలో చూసినట్లయితే కేవలం అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ఒక వ్యవస్థలో ఇమిడి ఉన్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్‌తో అనుసంధానమై ఉండడం వలన, ఖిలాఫత్‌తో ముడి పడి ఉండడం వలన వారిపై అసంఖ్యాకమైన అల్లాహ్ అనుగ్రహాలు కురుస్తున్నాయి.

---

మొత్తానికి ఈ అభిమానాన్ని అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అల్లాహ్ తాలా స్థిరపర్చినాడు. దానిని కొనసాగించుటకు అల్లాహ్ తాలా మనకు ఇలా తెల్పుచున్నాడు. మీరు అందుకు కట్టుబడి ఉన్నచో, ఒకవేళ సత్కార్యములు చేస్తూ ఉన్నచో, మీ వ్యవహారాలను సక్రమముగా ఉంచుకున్నచో అప్పుడే మీరు ఖిలాఫత్ నుండి శుభములను పొందుతూ ఉండగలరు. అల్లాహ్ ఈ సూక్తులలోనే ఈ విషయాన్ని తెలియజేశాడు. విశ్వాసంలో అభివృద్ధి చెందువారు ఎన్నడు అన్యారాధన చేయనివారితో సమానులు.

---

కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయ వల్లనే – నేను ఇప్పటికే చెప్పినట్లుగా – ప్రపంచంలోని ప్రతి మూలలో, ప్రతి దేశంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అహ్మదీయ ముస్లిం సమాజానికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖిలాఫత్-ఎ-అహ్మదీయ సంస్థకు వారి త్యాగాల ప్రమాణాలలో నిరంతరం అభివృద్ధి చెందుతున్న వ్యక్తులను అందించాడు. అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలు మన కళ్ళ ముందే నెరవేరుతున్నాయి.

---

జుమా తర్వాత, నేను రెండు అంత్యక్రియల ప్రార్థనలు నిర్వహిస్తాను. మొదటిది కల్నల్ డాక్టర్ పీర్ ముహమ్మద్ మునీర్ సాహిబ్ గారిది. రెండవ ప్రస్తావన ప్రస్తుతం కెనడాలో పనిచేస్తున్న మిషనరీ సమీవుల్లా జాహిద్ సాహిబ్ భార్య గౌరవనీయులైన సలీమా జాహిద్ సాహిబా గురించి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 మే 2025, ( 30 హిజ్రత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

وَاَقْسَمُوْا بِاللهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ اَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ؕ قُلْ لَّا تُقْسِمُوْا ۚ طَاعَةٌ مَّعْرُوْفَةٌ ؕ اِنَّ اللهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ﴿۵۴﴾ قُلْ اَطِيْعُوا اللهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَّا حُمِّلْتُمْ ؕ وَاِنْ تُطِيْعُوْهُ تَهْتَدُوْا ؕ وَمَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿۵۵﴾ وَعَدَ اللهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْئًا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ﴿۵۶﴾ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿۵۷﴾

**(అన్నూర్: 54-57)**

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడి 117 సంవత్సరాలు అవుతుంది. ఈ వ్యవస్థ 1908లో స్థాపించబడింది. అల్లాహ్ తాలా వాగ్దానాలు మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిలకు అనుగుణముగా ఈ వ్యవస్థ స్థాపించబడింది. కావున అహ్మదియ్య జమాఅత్‌పై మరియు మనం ఇట్టి జమాఅత్‌లో భాగస్వాములవడం ఇది అల్లాహ్ తాలా యొక్క గొప్ప ఉపకారం. అల్లాహ్ భవిష్యవాణుల ప్రకారం అనగా మసీహ్ మౌవూద్ అవతరించిన తరువాత ఇస్లాం పునరుద్ధరణ కాలము ప్రారంభమవుతుంది. ఆ కాలంలోనే ఖిలాఫత్ వ్యవస్థ కూడ ప్రారంభమవుతుంది. ఈ వ్యవస్థను గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో స్పష్టమైన భవిష్యవాణులు చేశారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణులు అహాదీసులలో ఈ విధముగా ఉన్నాయి. ప్రవక్త (స) ఇలా తెలిపారు.

అల్లాహ్ తాలా కోరినంత వరకు మీలో ప్రవక్తుత్వం కొనసాగుతుంది. ఆ తరువాత అతడు దానిని తీసివేయును. మరల ప్రవక్తుత్వ విధానంపై కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థను ప్రారంభించును. ఆ తరువాత అల్లాహ్ కోరినప్పుడు దానిని కూడ తీసివేయును. అప్పుడు అతని విధిధర్మం ప్రకారం బాధించునట్టి రాజుల పరిపాలన ప్రారంభమగును. ఆ కాలం కూడ పూర్తి అయిన తరువాత వారిని మించి కఠినముగా వ్యవహరించు పాలకులు అల్లాహ్ కోరినంత కాలం పాలించెదరు. ఆ తరువాత అల్లాహ్ వారిని తప్పించును. అప్పుడు మరల ప్రవక్తుత్వ విధానంపై కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమగును. ఈ విషయం తెల్పిన తరువాత ప్రవక్త (స) మౌనంగా ఉండిపోయారు. **(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6, పేజి 285, హదీస్ 18596, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బీరూట్)**

ఇది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినటు వంటి భవిష్యవాణి. ఇందుకు అనుగుణముగానే అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసిన తరువాత ఇస్లాం పునరుద్ధరణకు చెందిన ఒక నూతన శతకం ప్రారంభమైనది. వారి (అ) మరణం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ కూడ ప్రారంభమైనది.

నేను పారాయణం చేసినటువంటి సూక్తుల అనువాదం ఈ విధముగా గలదు. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు: నీవు వారిని ఆదేశించినచో వారు తప్పక బయలుదేరుదురని వారు అల్లాహ్‌తో ధృఢప్రమాణములు చేసిరి. నీవు

ఇట్లనుము. " ప్రమాణములు చేయకుడు, శాసనాను సారము విధేయులగుడు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ సదా ఎరుగును." ం ఇట్లనుము. అల్లాహుకు విధేయులగుడు. మీరు తిరోహితులైనచో అతనిపై వెయబడిన బాధ్యత మాత్రమే ఉండును. మీపై వేయబడినంత బాధ్యత మీకు కూడ యుండును. మీరతనికి విధేయులైనచో మార్గదర్శనము పొందెదరు. ప్రవక్తపై సృష్టముగా చేసి సందేశమందించుట తప్ప మరే బాధ్యత లేదు. ం మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడవాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధి కారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను అరాధింతురు. నాతో ఎవరిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవరైన కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు!. ం ప్రార్థన (నమాజ్)ను స్థాపించుడు. దానము (జకాత్) చెల్లించుడు. మీరు అనుగ్రహించబడుటకు ప్రవక్తకు విధేయులగుడు.

ఈ సూక్తులను గురించి వివరించుటకు ముందు ఖిలాఫత్ కొనసాగుటను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చేసిన హితోపదేశాలను ఇక్కడ చదివి వినిపిస్తాను. వారు (అ) రచించిన అల్ వసియ్యత్ అను రచనా సంచికలో ఇలా పేర్కొన్నారు: అల్లాహ్ తాలా " రెండు రకాల శక్తులను ప్రదర్శిస్తాడు. (1) మొదటిది: స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది: ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తు ఇక వీరి పని చెదిరిపోయినదని ఆలోచింతురు, ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును. కొందరు దురదృష్ట వంతులు మతభ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు. కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుచును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారి సమయంలో ఈ విధముగానే జరిగింది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం అకాల మరణముగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రష్టులైనారు." అనగా నిరక్ష్యరాస్యులు, తెలివిలేనివారు, పల్లెలో నివసించువారు మతభ్రష్టులైనారు. " అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)ను ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనము చూపెను. నాశనమగును ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానమును అనగా **వలయుమక్కినన్న లహుం దీనహుముల్లజి ర్తజాలహుం వలయుబద్దిలన్నహుం మ్మిన్ బఅది ఖౌఫిహిం అమ్నా** ను పూర్తి చేసెను. అర్థం: భయస్థితి తరువాత మళ్ళి వారి పాదములను మేము స్థిరపరుచుదుము. హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలంలో కూడ ఇలాగే జరిగింది. మూసా (అ) తమ వాగ్దానము ప్రకారము ఇస్రాయీల్ సంతతిని గమ్యస్థానంనకు చేర్చక ముందే ఈజిప్ట్ మరియు పాలస్తీన మార్గమధ్యలో మరణించారు. వారి (అ) మరణంతో ఇస్రాయీల్ సంతతిలో దు:ఖ సముద్రాలు ప్రవహించెను. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరల ఇలా పేర్కొన్నారు : "....కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్దతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్దతిని విడిచి పెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు దు:ఖించకుడు. మీ హృధయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. "

ఇక్కడ కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అట్టి హదీస్‌కు అనుగుణముగానే ఒక శాశ్వతమైన శక్తిని గూర్చి సూచించారు. "ప్రళయదినము వరకు కొనసాగునట్టిది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. " హుజూర్ (అ) తెల్పుచున్నారు. రెండవశక్తి అప్పటి వరకు వెలువడదు. "నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉ ండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయదినము వరకు ఇతరులలపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీపై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానములు చేయువాడు. విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవర్చేను. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము తప్పకుండా ఉండును.

నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తి రూపములో అవతరించాను మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర అకృతి దాల్చిన ఒక దైవశక్తిని. నా తరువాత మరికొందరు అవతరింతురు. వారు ద్వితియ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్థనలు చేయండి. ప్రతి దేశంలోని పుణ్య పురుషులు ఏకమై రెండవ దైవ శక్తి ఆకాశం నుండి అవతరించవలెనని, మీ అల్లాహ్ ఎంత శక్తిగలవాడో మీకు చూపవలెనని ప్రార్థనలు చేయవలెను."

**(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 304-306)**

ఇప్పుడు ఇక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ ద్వితీయ శక్తి వెలువడడం కోసం ఏకమై ప్రార్థనలు చేయండి మరియు అన్ని దేశాలలోని పుణ్య పురుషులు ఏకమై ప్రార్థనలు చేయండి అని సూచించారు. హుజూర్ (అ) ఈ విషయాన్ని ప్రస్తావించుతున్న సమయంలో భారతదేశం లేదా భారతదేశంలోని ప్రాంతాలలో మాత్రమే అహ్మదియ్య జమాఅత్ ఉన్నది. కొంత మంది అహ్మదీయులు మాత్రమే ఇతర దేశాలలో ఉన్నారు. కాని హుజూర్ (అ) ఈ విషయాన్ని "అనగా ప్రతి దేశంలో ఏకమై ప్రార్థనలు చేయండి. ని కూడ " ఒక భవిష్యవాణి రూపంలో తెలిపారు. తద్వారా రాబోయే కాలంలో ప్రపంచంలోని అన్ని దేశాలలో అహ్మదియ్య జమాఅత్ వ్యాపిస్తుంది. నేడు మనం అట్టి కాలంను చూస్తున్నాము. ప్రపంచంలో అహ్మదియ్య జమాఅత్ వ్యాపించింది. అన్ని చోట్ల ఖిలాఫత్ పట్ల విధేయత, ప్రేమాభిమానాలతో కూడిన అనుబంధం మనకు కనిపిస్తూనే ఉన్నది. సుదూర దేశాలలో నివసించే వారిలో కూడ కనిపిస్తున్నాయి. ఐదవ ఖలీఫా ఎన్నిక సమయంలో కూడ ఏ విధముగా ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదీయులు ఏకమై ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉంటామని వాగ్దానం చేయడం, బైఅత్ చేయడంను మీరు చూశారు. ఈ బైఅత్ ఇన్షా అల్లాహ్ ఇక ముందు కూడ కొనసాగుతుంది. ప్రజలు బైఅత్ చేస్తూనే ఉంటారు. భవిష్యత్తులో ఎల్లప్పుడు ఇందుకు అనుగుణముగా అల్లాహ్ తాలా తన అనుగ్రహాలను మనపై కురిపిస్తూనే ఉంటాడు. ఎందుకనగా ఇది అల్లాహ్ తాలా యొక్క వాగ్దానం. ఇది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా నుండి సమాచారంను పొంది మనకు అందించినటు వంటి శు భకరమైన సందేశమిది.

కావున మనం ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉండాలి. ఖిలాఫత్ వ్యవస్థను కొనసాగించడం కోసం అన్ని రకాల త్యాగాలు చేయడంకై సిద్ధముగా ఉండాలి. మనం ఈ విధముగా సిద్ధపడినప్పుడే ప్రళయదినము వరకు మనం ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండగలం. మన సంతానం కూడ అనుసంధానమై ఉంటుంది మరియు ఖిలాఫత్ అనుగ్రహం నుండి అనుగ్రహాలను పొందుతూ ఉంటుంది.

బహుశా అహ్మదియ్య జమాఅత్‌లో కూడ ఖిలాఫత్ వ్యవస్థ రాజరీక వ్యవస్థ మారుతుండవచ్చునని కొందరికి ఆలోచనలు ఉన్నాయి. కాని అల్లాహ్ తాలా వాగ్దానాలను, నేను చదివి వినిపించినటు వంటి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణులు ఉన్నటు వంటి హదీస్‌లను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను చూసినచో అహ్మదియ్య జమాఅత్ యొక్క ఖిలాఫత్ ఇన్షా అల్లాహ్ ఆధ్యాత్మికపరమైన ఖిలాఫత్‌గానే ప్రళయ దినము వరకు కొనసాగుతూ ఉంటుందనే విషయం స్పష్టముగా అర్థమవుతుంది. ఈ వ్యవస్థ ఎన్నడు రాజరీకపు వ్యవస్థగా మారునట్టి కాలం రాదు. అహ్మదియ్య జమాఅత్‌లో రాజరీకపు వ్యవస్థ ఏర్పడిందని కొందరు అల్లరిమూకలు మాట్లాడుతుంటారు. ఇలా ఎన్నడు కాదు. ఇన్షా అల్లాహ్ తాలా ఆధ్యాత్మికపరమైన ఖిలాఫత్‌గానే కొనసాగుతుందని అల్లాహ్ తాలా వాగ్దానం గలదు. ఏవిధముగానైతే మీ పూర్వీకులలో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడిందో అదే విధముగా మీలో కూడ ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుందని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. మన పూర్వీకులకు లభించిన ఖిలాఫత్ రాజరీకపు ఖిలాఫత్ కాదు, ఆధ్యాత్మికపరమైన ఖిలాఫత్. దీని ఊదాహరణయే అల్లాహ్ తాలా ఇచ్చాడు. ఖుర్ఆన్ కరీంలో పేర్కొనబడిన ప్రవక్తల చరిత్రను చూసినచో అట్టి ఖిలాఫత్ వ్యవస్థను అల్లాహ్ తాలా ప్రత్యక్షముగా అనుగ్రహించినట్లు తెలుస్తుంది. కాని ఖులఫాయే రాషిదీన్ కాలం లో ప్రారంభమైన మరొక వ్యవస్థను గూర్చి కూడ అల్లాహ్ తాలా ప్రస్తావించాడు. ఆ వ్యవస్థయే నేడు కొనసాగుతుంది.

ఒకసారి హజ్రత్ మిర్జా బసీర్ అహ్మద్ రజి ఈ ఆంశంను గూర్చియే అనగా బహుశా ఒకానొక కాలంలో రాజరీకపు వ్యవస్థ రావచ్చును అని ఒక వ్యాసాన్ని వ్రాసారు. ఈ విషయం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హుకు తెలియగా, వారు రజి ఈ విషయాన్ని చాలా కఠినముగా ఖండించారు.

పదే పదే ఖండిస్తూ వచ్చారు. ఆపై ఇలా అన్నారు. అహ్మదియ్య జమాఅత్‌లో ఆధ్యాత్మికత మరియు నిష్పాపరత ఉన్నంత కాలం రాజరీకపు వ్యవస్థ జనించదు.

**(అల్ ఫజల్ 3 ఏప్రిల్ 1952, పేజి 3)**

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేసినట్లు ఇన్షా అల్లాహ్ ఈ వ్యవస్థ కొనసాగుతూ ఉంటుంది. హుజూర్ (అ) స్వయముగా ఇలా తెలిపారు. ఆ వాగ్దానాలన్నియు పూర్తి అయ్యేవరకు వారి (అ) ఖిలాఫత్‌కు నష్టాన్నిగాని, ఇబ్బందినిగాని కల్గించు ఏ వ్యవస్థ అహ్మదియ్య జమాఅత్‌లో ఏర్పడు. ఖిలాఫత్ యొక్క స్థాయిని గూర్చి సంపూర్ణ పరిజ్ఞానమును కల్గియున్న, ఖిలాఫత్‌తో సంపూర్ణ విధేయతను కనబర్చునట్టి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఆ తరువాత తన అభిప్రాయమును వ్యక్తపర్చు ప్రశ్నే తలెత్తు అవకాశం లేకుండెను. నిజానికి వారు రజి ఇలా తెలిపారు. ఒకవేళ నేను ఏదేని విషయంలో ఒక అభిప్రాయానికి వచ్చినపుడు, అందుకు భిన్నముగా ఖలీఫతుల్ మసీహ్ తమ నిర్ణయాన్ని వెల్లడించినచో, భిన్నమైన అభిప్రాయమును తెల్పినచో నాకంటూ ఒక అభిప్రాయం ఉన్నదనే విషయమే నా మనస్సులో ఉండదు. విధేయత అంటే ఇది. సంపూర్ణ విధేయత. ఖిలాఫత్ వ్యవస్థ అనేది అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అల్లాహ్ తాలా ఆకాంక్షకు అనుగుణముగా ప్రారంభించబడిన, కొనసాగుతున్న వ్యవస్థ. ఇందులో ఎలాంటి ప్రాపంచిక రాజరీకపు వ్యవస్థ ఏర్పడదు. వర్తమాన ఖలీఫా రాత్రివేళలో మేల్కొని జమాఅత్ సభ్యుల కోసం దుఆలు చేస్తుంటాడు. ఇలా దుఆలు చేసే రాజు ఎవరైనా, ఎక్కడైనా ఉన్నాడా?. మొత్తానికి ఈ కారణంచేత మనం అల్లాహ్ తాలా వాగ్దానాల పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని కల్గియుండాలి.

కావున ఈ విషయాలను మనం గుర్తుంచుకోని, వాటికి అనుగుణముగా ఆచరించినచో అప్పుడే మనం విజయాలను సాధిస్తాము. అల్లాహ్ మరియు అతని ప్రవక్తల పట్ల విధేయతను కనబర్చిన వారికే విజయం లభిస్తుందని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. కావున మనలో ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటామో వారే అట్టి విజయాలకు వారసులవుతారు. మనం ఆచరించినచో మనం కూడ అట్టి వాగ్దానాలకు వారసులము అవుతాము. ఒకవేళ ఆచరించనిచో, ఆచరించని వ్యక్తులు వేరుచేయబడుతారు. అంతేగాని అల్లాహ్ వాగ్దానాలు పూర్తిగాకుండా ఉండవు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. **వ ఇన్ తుతీఊహు తహ్‌తదూ** అనగా ఒకవేళ మీరు విధేయతను కనబర్చినచో సన్మార్గంను పొందెదరు. సన్మార్గంను పొందుతూ ఉంటారు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. **వఅదల్లాహు ల్లజీన ఆమనూ మిన్‌కుం వ అమిలూ స్సాలిహాతి.**

**వఅదల్లాహు ల్లజీన ఆమనూ మిన్‌కుం వ అమిలూ స్సాలిహాతి.** అనగా అల్లాహ్ తాలా విశ్వసించిన వారితో, సత్కార్యములు చేయువారితో వాగ్దానం చేశాడు. విశ్వాసం మరియు సత్కార్యముల ప్రామాణికంను గూర్చి పై సూక్తులలో ప్రస్తావించబడింది. సంపూర్ణ విధేయతతో కూడిన బాధ్యతను మెడపై మోయుము. అప్పుడే నిజమైన విశ్వాసిగా పిలువబడుతావు. అప్పుడే సత్కార్యములను చేయుటకు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడుతుంది. అట్టి సత్కార్యములలో ముందుకు కొనసాగు ఉత్సాహం పెరుగుతూ ఉంటుంది. ఈ ప్రామాణికత ఏర్పడినప్పుడే దైవానుగ్రహమైన ఖిలాఫత్ నుండి శుభములను పొందుతూ ఉంటాము. మొత్తానికి అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను కొనసాగించుటకు, ఖిలాఫత్ నుండి శుభములను పొందుటకు, ఖిలాఫత్‌తో ముడిపడి ఉండాలని, అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల విధేయతను చూపాలని, అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవాలని మనకు సూచనప్రాయంగా తెలిపాడు.

నేడు మనం ముసల్మానులను చూసిన, చరిత్రను చూసిన మనకు తెలియున దేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ ప్రకారంగా ఎప్పటి వరకైతే ముసల్మానులు విధేయత అనే బాధ్యతను తమ మెడలపై మోసారో అప్పటి వరకు ముసల్మానులలో నిజమైన ఖిలాఫత్, ఖిలాఫతే రాషిద కొనసాగినట్లుగా మనకు కనిపిస్తుంది. ఎప్పుడైతే విధేయత నుండి దూరమైనారో అప్పటి నుండి ఖిలాఫత్ కూడ దూరమైనది. కావున ఇక్కడ ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఒకవేళ అహ్మదియ్య జమాఅత్‌లో ఉంటూ, జమాఅత్ అనుగ్రహాలను పొందాలనుకున్నచో ప్రతి అహ్మదీయుడు విధిగా ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకోవాలి. ఖిలాఫత్ పట్ల విధిగా సంపూర్ణ విధేయతను చూపించాలి. వర్తమాన ఖలీఫా ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలి. వారితో వినయ పూర్వక అనుబంధాన్ని పెంచుకోవడం ప్రతి అహ్మదీయుడి విధి. అప్పుడే వారు అల్లాహ్ తాలా నిజమైన విశ్వాసి కొరకు, ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకున్న వారికొరకు తప్పనిసరిగా ఏర్పాటు చేసిన సన్మార్గంను పొందువారవుతారు, అప్పుడే శుభములను పొందువారవుతారు. అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన ఈ ఖిలాఫత్ వ్యవస్థ ఎంత గొప్పదనగా అల్లాహ్ తాలాయే స్వయముగా హృదయాలను ఇటువైపు మరల్చుతాడు. ఇదే దైవిక సహాయం. ఈ దైవిక సహాయంను ప్రతి ఖిలాఫత్ విషయంలో చూస్తూనే ఉన్నాము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ హజ్రత్ మౌలానా నూరుద్దీన్ సాహెబ్ రజి గారు ఖలీఫాగా బాధ్యతలు చేపట్టిన తరువాత వారి రజికి కూడ అల్లాహ్ తాలా తన ప్రత్యేక సహాయ సహకారాలను అందించాడు. ప్రజలు వారి రజి బైఅత్ చేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కాలంను కూడ మనం చూశాం. అల్లరులు, ఆందోళన పరిస్థితులు ఏర్పడినప్పటికి అల్లాహ్ తాలా సహాయ సహకారాలు హుజూర్ రజికు అందుతూ వచ్చాయి. ఈ సహాయ సహకారాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానాలను పూర్తి చేసేవిగా, జమాఅత్ సభ్యులందరిని ఒకే త్రాటిపై నిలబెట్టేవిధముగా ఉన్నాయి. ఎవరైతే ఖిలాఫత్ వ్యవస్థకు వ్యతిరేకముగా నిలబడ్డారో, భవిష్యత్తులో ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగకుండా ఉండాలని చూశారో వారందరు వేరుచేయబడ్డారు. వారికి ఎలాంటి గుర్తింపు కూడ లేకుండపోయింది. ఆ తరువాత మూడవ ఖలీఫా కాలంలో కూడ ప్రజలు ఏ విధముగా ఐక్యముగా ఉన్నారో మనం చూశాము. ఆ తరువాత నాలుగవ ఖలీఫా కాలంను కూడ చూశాము. అప్పుడు కూడ అహ్మదీయులందరు ఐక్యముగానే ఉన్నారు. ఎన్నో రకాల విపత్తులు సృష్టించబడినప్పటికి వారు చెల్లాచెదురు కాకుండా కాపాడినాడు. ఆ తరువాత ఐదవ ఖలీఫా కాలం వచ్చింది. నేను ముందుగా ఎన్నో సార్లు ఈ విషయాన్ని ప్రస్తావించాను. ఏ విధముగా ప్రజలు ఏకమయ్యారో చూశాము. ఒక ఉదాహరణగా ఉండెను. ఒక ఆదర్శముగా నిలిచెను. అందుకు తగిన ఉదాహరణ మరెక్కడ కనిపించదు. సుదూర ప్రాంతాలలో ఉన్నటు వంటి ప్రజలు కూడ ఏకమయ్యారు. అసాధారణమైన స్వచ్ఛమైన వినమ్రతను ప్రదర్శించారు.

నేడు ప్రపంచంలో చూసినట్లయితే కేవలం అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ఒక వ్యవస్థలో ఇమిడి ఉన్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్‌తో అనుసంధానమై ఉండడం వలన, ఖిలాఫత్‌తో ముడి పడి ఉండడం వలన వారిపై అసంఖ్యాకమైన అల్లాహ్ అనుగ్రహాలు కురుస్తున్నాయి. శత్రువుల నుండి అహ్మదియ్య జమాఅత్‌పై చెప్పుకోలేనంత దౌర్జన్యం చేయబడుతుంది ఇది వేరే విషయం. ప్రత్యేకించి పాకిస్తాన్‌లో మరియు ఇతర కొన్ని దేశాలలో చూడవచ్చును. అయినా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అందరు విశ్వాసంతోనే ఉన్నారు. అంతేగాకా ఎలాంటి ఏ సమస్యగాని, సంక్లిష్ట పరిస్థితిగాని మమ్ము మా ధర్మం నుండి వేరు చేయలేవని, అందుకు ప్రతిఫలంగా అల్లాహ్ తాలా మా వారసులపై తన అనుగ్రహాలను, బహుమతులను కురిపిస్తాడని పటిష్టముగా ఉన్నారు. ఇందుకు ఎలాంటి ప్రతీకార చర్యయే లేదు. పాకిస్తాన్‌లో చూసినట్లయితే 1974లో అహ్మదియ్య జమాఅత్‌కు వ్యతిరేకముగా ఒక విపత్తును సృష్టించడం జరిగింది. అయినప్పటికి జమాఅత్ వ్యాపిస్తూనే పోయింది. ప్రపంచంలో వ్యాపించింది. అదే విధముగా 1984లో జమాఅత్‌కు వ్యతిరేకముగా ఒక చట్టాన్ని రూపొందించారు. అయినా కూడ ఆ చట్టం జమాఅత్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకంగా నిలువలేదు. నిజానికి నాటి వర్తమాన ఖలీఫాకు పాకిస్తాన్ నుండి, ప్రధాన కేంద్రమైన రబ్వా నుండి ప్రస్థానం చేయవలసి వచ్చింది. కాని జమాఅత్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకం ఏర్పడలేదు. వాస్తవానికి ప్రస్థానం చేసిన తరువాత అల్లాహ్ తాలా ఖిలాఫత్‌పై కురిపించే అనుగ్రహాలను మనం ఒక క్రొత్త రూపంలో చూశాము. ఖిలాఫత్ ఆప్యాయతలో అల్లాహ్ తాలా అనుగ్రహాలతో కూడిన వర్షం వర్షిస్తున్న ఒక నూతన శతకాన్ని చూశాము. నాలుగవ ఖిలాఫత్ కాలంలో జమాఅత్ ఏ విధముగా అభివృద్ధి చెందినదో మనం చూశాము. శత్రువులు తీవ్రమైన దౌర్జన్యాలకు పాల్పడినప్పటికి నేడు కూడ జమాఅత్ అభివృద్ధి చెందడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. ఈ రోజులలో ప్రత్యేకించి 2010 వ సం॥లో వ్యతిరేకులు పెద్ద ఎత్తున జమాఅత్ మస్జిద్‌లలో దాడి చేసి అహ్మదీయులను హతమార్చిన తరువాత కూడ, అప్పుడప్పుడు హతమార్చుతున్న కూడ, కొన్ని సార్లు ఎక్కువ మందిని, కొన్ని సార్లు తక్కువ మందిని హతమార్చుతున్న కూడ జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉన్నది. 5వ ఖలీఫా కాలంలో కూడ అనేక మంది వీరమరణాలను పొందారు. అయినా కూడ అహ్మదీయుల విశ్వాసంలో ఎలాంటి తడబాటు లేకుండా పటిష్టంగా ఉండడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రజల విశ్వాసం పటిష్టమవుతూనే ఉన్నది. వారు విశ్వాసంపై స్థిరముగా ఉండడమే కాకుండా విశ్వాసాన్ని పటిష్టం చేసుకుంటున్నారు. అః కొంత మంది బలహీన విశ్వాసం గలవారు ఉంటారు. కొంత మంది వెనుకడుగు వేసి ఉండవచ్చును. కాని అధికులు తమ విశ్వాసంపై పటిష్టముగానే ఉన్నారు. అల్లాహ్ తాలా వారిని అనుగ్రహిస్తూనే ఉన్నాడు. అల్లాహ్ తాలా వారికి అనేకానేక మార్గాల ద్వారా అనుగ్రహిస్తూనే ఉన్నాడు. వారికి విదేశాలకు వెళ్ళే అవకాశాన్ని కల్పించాడు. ఆ విధమగా వారికి ప్రాపంచిక పరంగా కూడ అభివృద్ధి చెందే అవకాశాన్ని కల్పించాడు.

అదే విధముగా విదేశాలలో కూడ మనం చూస్తూనే ఉన్నాము. ఇతర దేశాలలో జమాఅత్ రోజురోజుకు పెరుగుతూనే ఉన్నది. ఇది ఖిలాఫత్‌తో చేసిన అల్లాహ్ తాలా యొక్క వాగ్దానం. దీని శుభపరిణామాలు కూడ బహిర్గతమవుతూనే

ఉన్నాయి. నేడు మన జమాఅత్ 213, 214 దేశాలలో తన వ్యవస్థను స్థాపించింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన స్వచ్ఛమైన విశ్వాసం కల్గిన వారి జమాఅత్‌గా ఏర్పడింది. సుదూర ప్రాంతాలలో ఉన్నటు వంటి అహ్మదీయులు ఖిలాఫత్‌తో ఎంతగా అనుసంధానమైనారో చూసినచో ఆశ్చర్యమేస్తుంది. నేను గతంలో కూడ ప్రస్తావించాను. అనేక విశ్వాసభరిత ఘటణలను తెలియజేస్తూ ఉంటాను. సుదూర ప్రాంతాలలో ఉన్నటు వంటి అనగా ఆఫ్రీకాలో ఉన్నటువంటి, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటు వంటి అహ్మదీయులు కూడ ఖిలాఫత్‌తో ముడిపడి ఉన్నారు. నష్టాన్ని చవి చూసిన తరువాత కూడ తమ విశ్వాసంపై పటిష్టంగానే ఉన్నారు. బుకీనఫాసూలోని ఢోరి ప్రాంతానికి చెందిన  జమాఅత్‌లో 8 నుండి 9 మంది అహ్మదీయులు వీరమరణం పొందారు. వారు తమ విశ్వాసంపై పటిష్టంగా ఉంటూ  తమ ప్రాణాలను కూడ అర్పించారు. వారి సంతానం, వారి వారసులు కూడ పటిష్టమైన విశ్వాసలుగానే ఉన్నారు. మా అమరులు ఏ విధముగా విశ్వాసాన్ని కల్గియున్నారో అదే విధముగా మేము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపై విశ్వాసాన్ని కల్గియున్నామని, వారు ఏ విధముగా తమ ప్రాణాలను అర్పించారో మేము కూడ ఆ విధముగానే మా ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉన్నామని, మేము ఖిలాఫత్ కొరకు, ఖిలాఫత్ వ్యవస్థ పటిష్టముగా కొనసాగుటకు అన్ని రకాల త్యాగాలను చేయుటకు సిద్ధముగా ఉన్నామని వారు తెలియ జేస్తున్నారు. ఎంతో అభిమానంతో కూడిన ఎన్నో లేఖలను వారు పంపిస్తున్నారు. వాటిని చూసినచో ఆశ్చర్యమేస్తుంది. సుదూరంలో ఉన్నటువంటి ఆ అహ్మదీయులు, అంత దూరంలో ఉన్నందున కొన్ని సార్లు మనం వారిని అజ్ఞానులుగా కూడ భావిస్తుంటాము. వారిలో కూడ ఉత్సాహభరితమైన విశ్వాసం ఉన్నది. వారి పదాలు, వారి మనోభావాలు, వారి ప్రేమ, ఖిలాఫత్ పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం వర్ణణాతీతం. అసాధారణమైన ఉదాహరణ.

దీనిని అల్లాహ్ తాలా అనుగ్రహముగానే భావించాలి. అది శాశ్వితమైనది అని అల్లాహ్ తాలలా అహ్మదియ్య ఖిలాఫత్‌ను గూర్చి వాగ్దానం .చేశాడు. అతడు ఆ శాశ్వితమైన వ్యవస్థను కొనసాగించడం కోసం ప్రజల హృదయాలను విశ్వాసంతో నింపుతున్నాడు, ఇక ముందు కూడ నింపుతూ ఉంటాడు. ఆఫ్రికా ఖండానికి చెందిన ఒక దేశానికి నేను వెళ్ళాను. ఒక వ్యక్తికి ఒక చేయి సరిగ్గా పనిచేయదు. వికలాంగుడు. అతడు నాకు సలాం చేశాడు. ఆ తరువాత నా చేతిని ఎంత గట్టిగా పట్టుకున్నాడనగా నా చేయి బిగింపులో చిక్కుకున్నట్లుగా అనిపించింది. ఇంతగా తన అభిమానాన్ని వ్యక్త పరిచాడు. అతనికి ఉన్నటు వంటి అభిమానాన్ని చూసినచో ఆశ్చర్యమేస్తుంది. ఇంతకు ముందు ఎన్నడు ఎలాంటి పరిచయమే లేదు. కేవలం ఖిలాఫత్  పట్ల ఉన్న అభిమానం అది. (ఖలీఫాను )చూడగానే ప్రజలు కన్నీరు కార్చారు. ఏడ్వసాగారు. ఇంతకు ముందు ఎన్నడు కలువలేదు. ఎలాంటి పరిచయం లేదు. అయినా కూడ ఆలింగనం చేసుకుంటూ ఏడుస్తూ ఉంటారు. అల్లాహ్ తాలా ఏ విధముగా వారి హృదయాలలో ఖిలాఫత్ పట్ల అభిమానంను నింపాడో చూసినచో ఆశ్చర్యమేస్తుంది. అంతేగాకా అహ్మదియ్య ఖిలాఫత్‌ను కొనసాగించడం కోసం మేము అన్ని రకాల త్యాగాలు చేయడానికి సిద్ధముగా ఉంటాము అని వాగ్దానం చేస్తుంటారు. ఇది కేవలం వాగ్దానం మాత్రమే కాదు. మేము దీనిని నెరవేర్చి చూపుతాము అని అంటారు. అనేక మంది ప్రతి సంవత్సరం నాకు లేఖలు వ్రాస్తుంటారు. ఆ లేఖలలో బాలబాలికల నుండి మహిళలు, పురుషులు యుక్తవయస్సు వారు, వృద్ధులు ఆయా లేఖలలో తమ అభిమానాన్ని వ్యక్తపరుస్తుంటారు. ఎంతో చిత్రవిచిత్రమైన అభిమానపు దృశ్యాలు ఉంటాయి. వాటిని చూసినచో  అల్లాహ్ తాలా ఏ విధముగా వారి మనస్సులో ఖిలాఫత్ కొరకు, జమాఅత్ కొరకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొరకు అభిమానంను నింపాడో, ఇస్లాం అభివృద్ధి కొరకు ఎంతటి తపన వారి మనస్సులో పుట్టించాడో  అని మానవులు ఆశ్చర్యపోతారు. మొత్తానికి ఈ అభిమానాన్ని  అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అల్లాహ్ తాలా స్థిరపర్చినాడు. దానిని కొనసాగించుటకు అల్లాహ్ తాలా మనకు ఇలా తెల్పుచున్నాడు. మీరు అందుకు కట్టుబడి ఉన్నచో, ఒకవేళ సత్కార్యములు చేస్తూ ఉన్నచో, మీ వ్యవహారాలను సక్రమముగా ఉంచుకున్నచో అప్పుడే మీరు ఖిలాఫత్ నుండి శుభములను పొందుతూ ఉండగలరు. అల్లాహ్ ఈ సూక్తులలోనే ఈ విషయాన్ని తెలియజేశాడు. విశ్వాసంలో అభివృద్ధి చెందువారు ఎన్నడు అన్యారాధన చేయనివారితో సమానులు.

కావున మనం ఎల్లప్పుడు అన్ని రకాల అన్యారాధనల నుండి దూరంగా ఉండడం కూడ తప్పనిసరి. కొన్ని రోజుల క్రితం నేను యూ.కేకు చెందిన కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కూడ ఈ విషయాన్నే ప్రస్తావించాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి అనేక ఆధారాలను ప్రస్తావించుతూ తెలియపరిచాను. ఒకవేళ మనలోగాని, ఏ పదవి దారునిలో గాని కేవలం పదవి దారులే అని కాదు,  ప్రతి ఒక్క అహ్మదీయుడిని ఉద్దేశిస్తూ తెల్పిన విషయం. ఏ వ్యక్తిలోనైన నేను అనే అహం గాని, మనలో గర్వం గాని ఉన్నచో మనలో అన్యారాధన అనే కల్తి ఉన్నట్లు. కావున ఒకవేళ మనం అహ్మదియ్య ఖిలాఫత్ నుండి నిజమైన శుభములను పొందాలనుకున్నచో , నిజంగా అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులం కావాలనుకున్నచో మనలను మనం అన్ని రకాల అన్యారాధనల భావనల నుండి, గర్వం, అహంల నుండి విడిపించుకొనవలెను. వాటి నుండి తమను తాము పరిశుభ్రము చేసుకోవలెను. అలాంటి పదవి దారులే, అలాంటి సేవకులే జమాఅత్ కొరకు లాభదాయకముగా, ప్రయోజనకారకులుగా నిలుస్తారు. వారిలో అహం అంతమైపోయినచో, వారి గర్వం అంతమైపోయినచో, అప్పుడే వారు కేవలం అల్లాహ్ ప్రీతిని పొందడం కోసం సేవలు చేయగల్గుతారు.

మరల అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు. ఇలాంటి వారు నమాజ్‌లను స్థాపిస్తారు. జకాత్‌ను చెల్లిస్తారు. మరల ఇలా తెలిపాడు. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ విధేయతను కరబర్చువారు. ఇలాంటి వారినే అల్లాహ్ కరుణిస్తూ ఉంటాడు. నేడు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఈ బహుమానంను, ఖిలాఫత్ పరంపరను  ప్రారంభించాడు. కావున దీని నుండి శుభానుగ్రహాలను పొందడం కోసం ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ తాలా అదేశాలను గుర్తుంచుకోవాలి. అనగా సంపూర్ణ విధేయతను చూపువారే, ఖిలాఫత్ అనుగ్రహాన్ని పొందుతారని, ఖిలాఫత్ శుభములను పొందుతారని వాగ్దానం చేశాడు. అల్లాహ్ తాలా యొక్క ఆరాధనలను ఎల్లప్పుడు మీ దృష్టియందుంచుకోండి. ఎందుకనగా ఎవరైతే ఎల్లప్పుడు అల్లాహ్ తాలాను గుర్తు చేసుకుంటారో వారే అల్లాహ్ తాలా పట్ల సంపూర్ణ విధేయతను కనబరుస్తారు. అతనిని ఆరాధిస్తారు. ఆరాధానల విషయానికి వచ్చినచో అల్లాహ్ తాలా పదే పదే మనకు నమాజ్‌లు చేయండి అని ఆదేశించాడు. కావున నమాజ్‌లు చేయడం చాలా ముఖ్యం. కావున అహ్మదీయులలో ఎవరైతే తాము ఖిలాఫత్‌తో ముడి పడి ఉన్నాము అని భావిస్తారో, ముడిపడి ఉండాలని ఆశిస్తారో , ఖిలాఫత్ నుండి శుభములను పొందాలని చూస్తారో వారందరు  నమాజ్‌ను సల్పుటకు మనం ఎక్కువ శ్రద్ధను చూపించాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజయల్లాహు తాలా అన్‌హు గారు నమాజ్‌లను సల్పు విషయాన్ని గూర్చి వివరిస్తూ ఒకచోట ఇలా చాలా గొప్ప తెలిపారు. నమాజ్ యొక్క అద్భుతమైన భాగం జుమా. జుమాలో ఇమాం ప్రసంగిస్తాడు. హితోపదేశం చేస్తాడు. వర్తమాన ఖలీఫా ప్రపంచ పరిస్థితులను దృష్టి యందుంచుకోని ప్రపంచపు వివిధ జాతులలో వివిధ సందర్భాలలో తలెత్తు సమస్యలను గూర్చి, అంశాలను గూర్చి ప్రస్తావించుతూ జాతుల ఐక్యత మరియు సమగ్రతను ఏర్పర్చుటకు కావలసిన ముఖ్యమైన సూచనలు చేస్తాడు.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పేజి 575, ఎడిషన్ 2022)**

వర్తమాన ఖలీఫాయే అందరి ఏకాగ్రతను కేంద్రీకృతం చేయడగలడు. నేడు మనం చూస్తున్నాం. ఇందుకు చెందిన అసలైన రూపం మన ముందు ఉన్నది. మొత్తానికి నేడు ఎంటిఏ ద్వారా అల్లాహ్ తాలా అట్టి వ్యవస్థను ఏర్పాటు చేశాడు. తద్వారా వర్తమాన ఖలీఫా ప్రసంగంను ప్రపంచంలోని ప్రతీ దేశంలో, ప్రతీ నగరంలో, ప్రతీ ప్రాంతంలో, ప్రతీ గ్రామంలో చూడడం, వినడం జరుగుతుంది. ఇదియే గాకుండా వర్తమాన ఖలీఫా ప్రసంగంను కేవలం ఖలీఫా ముందు ఉన్న వారే వినడం గాకుండా ఆఫ్రీకా, టర్కీ, రష్యా, వంటి దేశాల ప్రజలు కూడ వింటూ , మీరు ప్రస్తావించిన విషయాలను చూసినచో  మా పరిస్థితులకు అనుగుణముగా మీరు ప్రసంగించారు అని, మేము ఆ ప్రసంగాన్ని విని మమ్ములను మేము సంస్కరించుకొనుటకు శ్రద్ధను చూపుతున్నామని, నిజానికి ఖిలాఫత్ వ్యవస్థయే మా అందరిని ఒక హారంగా మల్చింది అనే భావనలు కలిగాయని అనేక మంది లేఖలు వ్రాస్తుంటారు.  కావున ఈ ఆలోచనలు, ఈ భవనలు కేవలం పాకిస్తాన్ ప్రజలలోనే కాదు, యూరప్ ప్రజలలోనే కాదు, ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలలో కల్గుతున్నాయనే విషయం వారు నాకు వ్రాస్తున్న లేఖల ద్వారా తెలుస్తుంది. కొన్ని కొన్ని విషయాలు తప్పకుండా ఒకేలా ఉంటాయి. వాటి వలన ప్రజలకు సంస్కరించుకునే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం నేను ఇస్లామీయ చరిత్రను గూర్చి ప్రసంగాలు చేస్తున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను గూర్చి ప్రసంగాలు చేస్తున్నాను. వాటిలో కూడ మనకు సంబంధించిన ఎన్నో ఉపదేశాలు ఉంటాయి. వాటి నుండి కూడ ప్రజలు ప్రయోజనాన్ని పొందుతుంటారు. ఇవియే గాకుండా ప్రజలకు ఇస్లామీయ చరిత్రను గురించి కూడ తెలుస్తుంది. ఇస్లాం యొక్క ప్రాథమిక విషయాలు కూడ తెలుస్తాయి. ఈ క్రమంలోనే సహబాల జీవిత విధానం గురించి కూడ వారికి తెలుస్తుంది. అదే విధముగా వివిధ సందర్భాలలో చూపిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన నడవడిక గురించి కూడ తెలుస్తుంది. వీటి ద్వారా కూడ ప్రజలు తమ సంస్కరణకు కావలసిన ప్రయోజనాలను పొందుతుంటారు. ఆపై వాటిని గూర్చి ప్రజలు వ్యక్త పరుస్తుంటారు. మొత్తానికి అల్లాహ్ తాలా మన మధ్యలో ఏర్పాటు చేసిన ఈ

ఖిలాఫత్ వ్యవస్థ ద్వారనే అహ్మదియ్య జమాఅత్‌లో ఐక్యత ఏర్పడింది. ప్రపంచంలో ఉన్న టువంటి 215 దేశాలలో ఉన్నటు వంటి అహ్మదీయులందరు ఐక్యతతో ఉంటూ ఈ వ్యవస్థతో అనుసంధానమైనారు. ఆపై తమను తాము సంస్కరించు కుంటున్నారు. అల్లాహ్ తాలా జకాత్ చెల్లించమని కూడ ఆదేశించాడు. ధనమును పవిత్రం చేసుకోవడానికి ఇది కూడ అవసరం. తమ ధనమును పవిత్రం చేసుకోవడం ప్రతి ఒక్కరికి అవసరం. ఈ క్రమంలోనే అనేక ఆర్థిక త్యాగాలలో పాల్గొనడం జరుగుతుంది.

నేడు మనం చూసినట్లయితే కేవలం అహ్మదియ్య జమాఅత్‌లోనే సరైన ఆర్థిక వ్యవస్థ ఉన్నది. వర్తమాన ఖలీఫా పట్ల విధేయతను చూపుతూ ప్రపంచ వ్యాప్తముగా చందాలు చెల్లించడం ద్వారా అహ్మదీయుల మరియు ప్రాంతీయ జమాఅత్ అవసరాలను తీర్చడం జరుగుతుంది. ఒక దేశంలో ఏదేని లోటు ఏర్పడినచో ఇతర దేశం ద్వారా ఆ లోటును దూరం చేయడం జరుగుతుంది. ఆఫ్రికాలో ప్రజలు చాలా త్యాగాలు చేస్తుంటారు. కాని వారి పరిస్థితులు ఎలా ఉన్నాయనగా, వారి అవసరాలు వారి ఆధాయం కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. అందువలన ఇతర దేశాల చందాను ఆయా దేశాలకు పంపించడం జరుగుతుంది. ఆ చందాల ద్వారా ఆయా దేశాలలో స్కూల్స్, ఆసుపత్రీలు, మిషన్ హౌజ్‌లు, మస్జిద్‌లను నిర్మించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అల్లాహ్ ఏ విధముగా మా అందరిని ఒక వ్యవస్థలో ఇమిడింప జేసి ఆ వ్యవస్థ ద్వార ప్రయోజనం పొందే అవకాశాన్ని కల్పించాడో అని అక్కడి ప్రజలు చాలా కృతజ్ఞతలు తెల్పుచున్నారు. వ్యతిరేకులు ఆయా దేశాలకు చేరుకోని, కొన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ, మీరు ఖాదియానియ్యత్‌ను వీడండి, మిర్జాయియ్యత్ లేదా అహ్మదియ్యత్‌ను వీడండి, ఈ అహ్మదీయులు ఇస్లాం బోధనలకు అనుగుణముగా ఆచరించరు అని ప్రచారం చేస్తుంటారు. కాని అక్కడి అహ్మదీయులు వారి వద్దకు వచ్చిన ఆయా అహ్మదీయేతరులకు ఇప్పటి వరకు మీరు మాకు నేర్పించింది ఏమియు లేదు. కాని అహ్మదియ్య జమాఅత్ వచ్చిన తరువాతనే వారు మా గ్రామాలలో, మా ప్రాంతాలలో, మా నగరాలలో మస్జిద్‌లను నిర్మించారు, మాకు విద్యా బుద్దులను నేర్పుతున్నారు , మాకు పాఠశాలలను నిర్మించి ఇస్తున్నారు. ఆసుపత్రీలను నిర్మించి ఇస్తున్నారు. మాకు ఇస్లామీయ బోధనలను నేర్పుతున్నారు. ఖుర్ఆన్ కరీంను చదవడం నేర్పుతున్నారు, ఖుర్ఆన్ అనువాధాన్ని నేర్పుతున్నారు. ఇప్పటి వరకు మీరు చేసింది ఏమిటి?. ఈ రోజు వచ్చి వారికి వ్యతిరేకముగా మాట్లాడుతున్నారు? వారు ముసల్మానులు కాదని మమ్ములను విసిగిస్తున్నారు. ఒకవేళ వీరు ముసల్మానులు కానిచో ప్రపంచంలో మరెవరు కూడ ముసల్మానులు కారు అని సమాధానం ఇస్తున్నారు. ఆ నూతన అహ్మదీయులు ఇలాంటి సమాధానాలను ఇస్తున్నారు. ఇవి కూడ ఖిలాఫత్ వ్యవస్థ యొక్క శుభములే. ఈ వ్యవస్థ ద్వారనే అల్లాహ్ తాలా ప్రజల హృదయాలలో ఆర్థిక త్యాగాల స్ఫూర్తిని నింపాడు. చందాల ద్వారా, జకాత్‌ల ద్వారా, ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ఆయా చందాల అసలైన ఖర్చు, అవసరమైన ఖర్చును చేస్తూ పేదల జీవనోపాదికి , నిస్సహాయుల అవసరాలను తీర్చడం కోసం ఇస్లాం వ్యాప్తి కొరకు ఖర్చు చేయడం జరుగుతుంది. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా కొన్ని పరిస్థితుల కారణంగా కొన్ని దేశాలలో కొన్ని కఠినమైన నిబంధనలు కొనసాగుతున్నాయి. బంగ్లాదేశం, కొన్ని అరబ్ దేశాలు, కొన్ని ఆఫ్రికా దేశాలు, పాకిస్తాన్, మరికొన్ని దేశాలలో .ప్రస్తుతం ఫలస్తీన్‌లో కొంత అహ్మదీయులు చాలా ఇబ్బందులలో ఉన్నారు. నిజానికి చూసినచో అక్కడ ఫలస్తీనీయులందరు అక్కడ సమస్యలోనే ఉన్నారు. వారిపై చాలా ధారుణంగా, నిరంకుశంగా దాడులు చేస్తున్నారు. ఫలస్తీనీయులపై కొనసాగిస్తున్న ఆయా దౌర్జన్యాల నుండి అల్లాహ్ తాలా వారిని కాపాడుగాకా!. ఆదుష్టులు ఫలస్తీనీయుల వారసత్వమే మిగలకూడదనే విధముగా దౌర్జన్యం చేస్తున్నారు. అలాగే చేస్తూ వస్తున్నారు. అల్లాహ్ తాలాయే కరుణించుగాకా!. కాని అక్కడ ఉన్నటు వంటి అహ్మదీయులు మాత్రం ఆయా కష్టాలన్నింటిని చూసిన తరువాత కూడ మా కంటూ ఒక ఖిలాఫత్ వ్యవస్థ ఉన్నది. ఆ వ్యవస్థయే మా మంచి చెడులను చూస్తుంది, మా అవసరాలను పూర్తి చేయుటకు ప్రయత్నిస్తుంది అని అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుతూ ఉన్నారు.

నేడు మనం ప్రపంచాన్ని చూస్తున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ ముందే తెలిపారు. ఎన్నో దుర్ఘటణలు చోటు చేసుకుంటాయి. కొన్ని సృష్టి పరమైన దుర్ఘటణలు. మరికొన్ని మానవ తప్పిదాల వలన, గర్వం వలన, కుట్రలు, కుతంత్రాల వలన ప్రపంచంలో సంభవించే దుర్ఘటణలు. వీటి కారణంగానే యుద్ధాలు కొనసాగుతున్నాయి. అల్లరులు చెలరేగుతున్నాయి. ఒకవేళ వారు ఇప్పటికైన అల్లాహ్ తాలా వైపు శ్రద్ధను కనబర్చనిచో ప్రపంచంలోనే అతి పెద్ద వినాశం ఏర్పడుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎన్నో సార్లు భవిష్యవాణి చేశారు. కావున ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉన్న అహ్మదీయుల బాధ్యత ఏమిటనగా, మనమే ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడాలి. ఎప్పుడైతే ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడాలని వాగ్దానం చేస్తామో అప్పుడు అందుకోసం ప్రయత్నించ వలసి ఉంటుంది. ఆ ప్రయత్నం ఏమిటంటే ప్రపంచీకులను అల్లాహ్ తాలా వైపు తీసుకరావడం. ఈ సందేశాన్ని వ్యాపింపజేయడం కోసం సాధ్యమైనంత వరకు , సామర్థ్యమున్నంత వరకు ప్రయత్నిస్తూనే ఉండాలి. ఇందుకోసం ప్రాణాలను, ధనంను, సమయాన్ని త్యాగం చేయడానికి ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలి. అదే విధముగా స్వయంగా అల్లాహ్ తాలాతో కూడ తమ అనుబంధాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం ప్రతి అహ్మదీయుడిపై ఉండాలి. ఆయా అనుగ్రహాల వలన వారు అల్లాహ్ తాలా సామిప్యతను పొందువారు కావాలి. అనుగ్రహం పొందువారైనప్పుడే వారు ప్రపంచాన్ని కాపాడువారవుతారు. తమ సంతానాన్ని కాపాడువారు అవుతారు. తమను తాము ఆపదల నుండి కాపాడుకున్న వారు అవుతారు. ఎందుకనగా ఈ ఆపదలు, ఈ వినాశకాలు ఎంత భయంకరమైన రూపాన్ని దాల్చుతూ పోతున్నాయి. భవిష్యత్తులో ఇంకా ఎలాంటి రూపాన్ని దాల్చుతుందో తెలియదు. మానవుడు అంచనా కూడ వేయలేని స్థితి.

కాబట్టి మానవాళి మోక్షం ఇప్పుడు అహ్మదీయ ఖిలాఫత్‌తో బంధాన్ని ఏర్పరచుకోవడంలో ఉందని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి, మరియు ఈ ఖిలాఫత్ అనేది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు చేసిన వాగ్దానం యొక్క కొనసాగింపు, మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా కొనసాగుతుందని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం భవిష్యవాణి చేశారు. అందువల్ల, అహ్మదీయ ఖిలాఫత్‌తో ఈ అనుబంధం ద్వారానే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపుకు నడిపించబడతారు మరియు ఇది ఈ వ్యవస్థను కొనసాగించడానికి ఒక గొలుసు. ప్రతి అహ్మదీ ముస్లిం దీని వైపు కృషి చేయాలి, ఎందుకంటే మనం ఇలా చేసినప్పుడు, దేవుడు మనల్ని తన ఆశీర్వాదాలకు వారసులుగా చేస్తాడు. మరియు ఆ ఆశీర్వాదాలు చాలా గొప్పవిగా ఉంటాయి, అవి ప్రపంచంలో మరెవరిపైనా దిగవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఒక ఉపదేశాన్ని మీ ముందు ప్రస్తావించుతాను. వారు (అ) ఇలా తెలిపారు: “దేవుడు మిమ్మల్ని వృధా చేస్తాడని అనుకోకండి. దేవుని హస్తం ద్వారా భూమిలో నాటిన విత్తనం మీరు. ఈ విత్తనం పెరిగి పుష్పిస్తుందని, దాని కొమ్మలు అన్ని దిశలలో వ్యాపిస్తాయని, అది ఒక పెద్ద వృక్షంగా మారుతుందని దేవుడు చెబుతున్నాడు. కాబట్టి, దేవుడు చెప్పేదానిని నమ్మేవాడు మరియు తన మార్గంలో తాను అనుభవించే పరీక్షలకు భయపడనివాడు ధన్యుడు. ఎందుకంటే దేవుడు తన బైఅత్ ప్రకటనలో ఎవరు నిజమో, ఎవరు అబద్ధమో చూడటానికి మిమ్మల్ని ప్రయత్నించడానికి పరీక్షలు రావడం చాలా అవసరం. పరీక్షను ఎదుర్కొని ఎవరు తడబడతారో వారు దేవునికి ఎటువంటి హాని చేయరు, మరియు దురదృష్టం వారిని నరకంలో పడవేస్తుంది. అతను పుట్టకపోతే, అది అతనికి మంచిది. కానీ చివరి వరకు స్థిరంగా ఉన్న వారందరూ – వారు విపత్తుల భూకంపాలతో కదిలించబడతారు మరియు దురదృష్టపు తుఫానులతో కొట్టబడతారు, ప్రజలచే ఎగతాళి చేయబడతారు మరియు ఎగతాళి చేయబడతారు మరియు ప్రపంచం ద్వారా ద్వేషించబడతారు మరియు తిట్టబడతారు కాని చివరికి విజయం సాధిస్తారు. మరియు ఆశీర్వాదాల తలుపులు తెరవబడతాయి

దేవుడు నన్ను ఉద్దేశించి ఇలా అన్నాడు. “విశ్వసించే వారు , అనగా వారి ప్రాపంచిక ఆలోచనలతో కల్తీ చేయబడని విశ్వాసం, కపటత్వం మరియు పిరికితనం నుండి విముక్తి పొందిన విశ్వాసం, ఏ దశలోనూ అవిధేయత చూపనివారే దేవుని యొక్క ప్రియమైన వారు అని జమాత్‌కు తెలియజేయాలని చెబుతున్నాడు. ఇలాంటి వారి అడుగే సత్యతతో కూడిన అడుగు అని అల్లాహ్ తెల్పుచున్నాడు. “ **(రిసాలా అల్-వసియ్యత్, రూహానీ ఖజాయిన్ వాల్యూమ్. 20, పేజీ. 309)**

కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయ వల్లనే – నేను ఇప్పటికే చెప్పినట్లుగా – ప్రపంచంలోని ప్రతి మూలలో, ప్రతి దేశంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అహ్మదీయ ముస్లిం సమాజానికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖిలాఫత్-ఎ-అహ్మదీయ సంస్థకు వారి త్యాగాల ప్రమాణాలలో నిరంతరం అభివృద్ధి చెందుతున్న వ్యక్తులను అందించాడు. అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలు మన కళ్ళ ముందే నెరవేరుతున్నాయి. ఈ దైవిక వాగ్దానాలన్నీ నెరవేరే వరకు ఈ ప్రపంచం అంతం కాదని అల్లాహ్ వాగ్దానం చేశాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేర్కొన్నారు – కొన్ని ఆయన జీవితకాలంలో మరియు మరికొన్ని ఆయన మరణం తర్వాత, అంటే కొన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితకాలంలో మరియు కొన్ని తరువాత. మరియు ఈ రోజు వరకు అవి నెరవేరుతున్నట్లు మనం చూస్తున్నాము. ఖిలాఫత్ సంస్థకు కట్టుబడి ఉన్నవారు కూడా దీనిని చూస్తున్నారు మరియు దేవుడు కోరుకుంటే, వారు భవిష్యత్తులో కూడా దీనిని చూస్తూనే ఉంటారు.

కాబట్టి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవిక ప్రత్యక్షత ద్వారా మనకు తెలియజేసిన ఆ శుభవార్తలను స్వీకరించడానికి మరియు అల్లాహ్ కృప యొక్క వాగ్దానం నుండి ప్రయోజనం పొందడానికి మన హృదయాలలో దేవుని గొప్పతనాన్ని నింపడానికి మనలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ఈ గొప్పతనాన్ని మన స్వంత హృదయాలలో మాత్రమే కాకుండా, ఇతరుల హృదయాలలో మరియు మన సంతానం యొక్క హృదయాలలో కూడా స్థాపించాలి. మన ఆచరణాత్మక ఉదాహరణల ద్వారా దేవుని ఐక్యతను ప్రదర్శించి, మానవత్వం పట్ల నిజమైన కరుణను చూపిద్దాం. మరియు మీ హృదయాలను దుర్మార్గం మరియు ద్వేషం నుండి శుద్ధి చేసుకోండి, ఎవరు ప్రతి ధర్మ మార్గాన్ని అనుసరిస్తారో, ఎవరు విశ్వాసాన్ని కాపాడుకుంటారో, పరిపూర్ణ విధేయతను ప్రదర్శిస్తారో మరియు ఎవరు విశ్వాసంలో ముందుకు సాగడానికి నిరంతరం కృషి చేస్తారో – తద్వారా సర్వశక్తిమంతుడైన దేవుని దృష్టిలో, మనం సత్యవంతులలో లెక్కించబడతాము మరియు మనం ఆయన దైవిక వాగ్దానాల నిజమైన గ్రహీతలుగా మారవచ్చు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు అలా చేయగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాక. ఖిలాఫత్-ఎ-అహ్మదీయ స్థాపన కోసం ప్రతి త్యాగాన్ని అర్పించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనలో ప్రతి ఒక్కరినీ అనుమతించుగాక. మరియు వివిధ సమయాల్లో మనం తీసుకునే ప్రతిజ్ఞను మనం నెరవేర్చుకుందాం, ఇది సహాయక సంస్థలలో ప్రతిజ్ఞలో భాగంగా చేర్చబడింది మరియు దాని సభ్యులు కూడా దానిని పఠిస్తారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మన జీవితకాలంలో అటువంటి యుగాన్ని తీసుకురాగాక, దీనిలో ప్రపంచంలోని ప్రతి భాగంలో అల్లాహ్ యొక్క ఐక్యత యొక్క జెండాను మనం చూస్తాము మరియు ప్రజలు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) సమాజంలోకి గుంపులుగా ప్రవేశిస్తారు మరియు పరిపూర్ణ విధేయతను ప్రదర్శించే వారిలో ఉండటానికి ప్రయత్నిస్తారు. అప్పుడే అది నిజమైన ఆనందం మరియు ఆశీర్వాదాల రోజు అవుతుంది, తద్వారా ఖిలాఫత్ గురించి అల్లాహ్ వాగ్దానం చేసిన ఆశీర్వాదాల నుండి మనం ప్రయోజనాలను పొందుతున్నామని ప్రకటించగలం. ఆ రోజులు ప్రపంచాన్ని విధ్వంసం నుండి రక్షించే రోజులు. అల్లాహ్ మన పరిస్థితులను సంస్కరించడానికి మరియు అల్లాహ్ సందేశాన్ని ప్రపంచానికి వ్యాప్తి చేసే సామర్థ్యాన్ని ప్రసాదించుగాక.

జుమానమాజ్ తర్వాత, నేను రెండు అంత్యక్రియల ప్రార్థనలు నిర్వహిస్తాను.

మొదటిది గౌరవనీయులైన కల్నల్ డాక్టర్ పీర్ ముహమ్మద్ మునీర్ సాహిబ్, గతంలో రబ్వాలోని ఫజల్-ఎ-ఒమర్ హాస్పిటల్ నిర్వాహకుడిగా పనిచేశారు. ఆయన ఇటీవల 85 సంవత్సరాల వయసులో మరణించారు: ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఆయన ఒక మూసీ ఆయన 1963లో వ్యక్తిగత పరిశోధన ద్వారా అహ్మదీయత్‌ను స్వీకరించారు మరియు 1967లో అధికారికంగా వసియాత్ వ్యవస్థలో చేరారు. ఆయన ధర్మబద్ధమైన ప్రవర్తనను గమనించిన ఆయన తల్లిదండ్రులు కూడా 1991లో అహ్మదీయత్‌ను అంగీకరించారు. సైనిక సేవ నుండి పదవీ విరమణ చేసిన తర్వాత, కల్నల్ పీర్ ముహమ్మద్ మునీర్ సాహిబ్ జిల్లా ముల్తాన్‌కు నాయబ్ అమీర్‌గా పనిచేసే అవకాశం లభించింది. 2004లో, ఆయన రబ్వాకు వెళ్లి పదవీ విరమణ తర్వాత వక్ఫ్ చేశారు. ఆయన మొదట్లో ఫజల్-ఎ-ఒమర్ ఆసుపత్రిలో జనరల్ ఫిజిషియన్‌గా పనిచేశారు మరియు తరువాత దాని నిర్వాహకుడిగా నియమించబడ్డారు. ఆయన ఈ పాత్రలో 12 సంవత్సరాలు ఎంతో నిజాయితీ మరియు కరుణతో పనిచేశారు మరియు తన బాధ్యతలను నెరవేర్చారు. ఆరోగ్యం క్షీణిస్తున్నందున, ఆయన 2017లో పరిపాలనా విధుల నుండి రిలీవ్ చేయబడ్డారు కానీ ఈ ఎన్‌టి విభాగంలో వైద్యుడిగా సేవ చేయడం కొనసాగించారు. ఆయన 19 సంవత్సరాలు జీవిత భక్తుడిగా జమాత్‌కు సేవ చేశారు. హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ (ర) మనవరాలు అయిన ఆయన భార్య అమతుల్ మాలిక్ సాహిబా ఇలా వ్రాసారు:"ఆయన చాలా ప్రేమగల తండ్రి, దయగల భర్త, మరియు తన బంధువులందరినీ ప్రేమ మరియు దయతో చూసుకునేవారు. జమాత్ మరియు ఖిలాఫత్‌లతో ఆయనకు గొప్ప బంధం ఉంది. ఆయన తన వక్ఫ్‌ను అత్యంత నిజాయితీతో నెరవేర్చడానికి ప్రయత్నించారు." ఆమె ఇలా చెబుతోంది, "నేను ఆయనను 60 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాను. ఆయన చాలా సౌమ్య స్వభావం గలవాడు మరియు అందరినీ బాగా చూసుకున్నాడు మరియు నా స్వంత తల్లిదండ్రులను, నా తోబుట్టువులను మరియు అతని స్వంత తల్లిదండ్రులను సమానంగా చూసుకున్నాడు. ఆయన మానవత్వంనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిచ్చేవారు. . ఆయన డ్యూటీ నుండి ఆలస్యంగా ఇంటికి వచ్చినప్పుడు మరియు నేను విచారించినప్పుడు కూడా, ఆయన ఇలా అనేవారు. 'ఇతర వ్యక్తులు ఫైళ్ళతో పని చేస్తారు. వాటిని వారు ఇష్టానుసారం పక్కన పెట్టవచ్చు – కానీ నేను మానవులతో పని చేస్తున్నాను. కావున వారి అవసరాలను తీర్చడం నా విధి.'" ఆమె గుర్తుచేసుకుంది, "ఒక ప్రత్యేక రోజు, ఆయన చాలా ఆలస్యంగా ఇంటికి తిరిగి వచ్చారు. ఆయన ఎందుకు ఆలస్యంగా వచ్చారని అడిగినప్పుడు, ఆయన ఇలా అన్నారు: "ఒక క్లీనర్ ఉన్నారు – తమఆసుపత్రికి చెందిన వారు కూడ కాదు. అయినప్పటికి అతనికి శస్త్రచికిత్స అవసరం వచ్చింది, అతనిని చూసుకోవడానికి ఎవరూ లేరు." కాబట్టి నేను అతనిని చూసుకోవడానికి అతని పక్కనే ఉండిపోయాను." అతను తహజ్జద్, ఉపవాసం, సలాత్ మరియు ఇతర స్వచ్ఛంద ప్రార్థనలు క్రమం తప్పకుండా చేసేవాడు. ప్రతి గురువారం ఉపవాసం ఉండేవాడు. ముందు చెప్పినట్లుగా, అతని భక్తిపూర్వక ప్రవర్తన అతని తల్లిదండ్రులను 1991లో అహ్మదీయత్‌ను అంగీకరించేలా చేసింది. అతని తల్లి ఇలా చెప్పేది, "నవూజు బిల్లాహ్ అహ్మదీలు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను నమ్మరని మరియు మీర్జా సాహిబ్‌ను మాత్రమే నమ్ముతారని మేము విశ్వసించాము. నాకు ఇది నచ్చలేదు. కానీ నా కొడుకు తహజ్జద్ చేస్తూ, క్రమం తప్పకుండా నమాజ్‌లు చదవడం చూసినప్పుడు, అహ్మదీలు తప్పు చేయకపోవచ్చని నేను గ్రహించాను." అందువలన, అతని స్వంత ప్రవర్తన అతని తల్లిదండ్రుల అహ్మదీయత్‌ను అంగీకరించడానికి ఒక మార్గంగా మారింది.

అతను తన స్వంత పరిశోధన తర్వాత అహ్మదీయత్‌ను అంగీకరించాడు కాబట్టి, అతను లోతుగా ఆచరించే అహ్మదీ. ఖిలాఫత్ పట్ల అతని ప్రేమ మరియు గౌరవం అపారమైనవి. అతను ఎల్లప్పుడూ ఖిలాఫత్‌తో దృఢంగా అనుబంధం కలిగి ఉండేవాడు మరియు తన పిల్లలను కూడా అలాగే చేయమని సలహా ఇచ్చేవాడు, ముఖ్యంగా కష్ట సమయాల్లో, ఆ కాలపు ఖలీఫాకు వ్రాయమని వారిని కోరేవాడు.

అతనికి పదవి లేదా హోదాపై కోరిక లేదు. బదులుగా, అతను ఒకసారి నాకు ఇలా వ్రాశాడు: "మీకు నన్ను ఎక్కడైన నియమించండి. నేను ఏ సేవకైనా సిద్ధంగా ఉన్నాను." ఆయన భార్య, ముగ్గురు కుమారులు మరియు అనేక మంది మనవరాళ్ళు జీవించి ఉన్నారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనపై క్షమాపణ మరియు దయ ప్రసాదించుగాక.

రెండవ ప్రస్తావన ప్రస్తుతం కెనడాలో పనిచేస్తున్న మిషనరీ సమీవుల్లా జాహిద్ సాహిబ్ భార్య గౌరవనీయులైన సలీమా జాహిద్ సాహిబా గురించి. ఆమె ఇటీవలే మరణించింది: ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఆమె ఒక మూసియా, మరియు ఆమె భర్త, ఒక కుమార్తె మరియు ముగ్గురు కుమారులు జీవించి ఉన్నారు. ఆమె కుమారులలో ఒకరైన అతౌల్ మోమిన్ జాహిద్ సాహిబ్, జామియా అహ్మదియ యు.కే లో మిషనరీ మరియు ఉపాధ్యాయుడిగా ఉన్నారు.

అతౌల్ మోమిన్ జాహిద్ సాహిబ్ తండ్రి అతిశయోక్తి లేకుండా, అతని తల్లి దాదాపు అరవై నుండి డెబ్బై మంది పిల్లలకు పవిత్ర ఖురాన్ బోధించిందని రాశారు. ఆమె మరణం తరువాత, మరణించిన వ్యక్తి ఈ గొప్ప పనిని కొనసాగించి బోధించారు. పవిత్ర ఖురాన్. నిజానికి, అహ్లే హదీసులు మరియు అహ్లే సున్నత్‌లకు చెందిన చాలా మంది పిల్లలకు పవిత్ర ఖురాన్ నేర్పించినది ఆమె అని బహిరంగంగా అంగీకరిస్తారు.

ఆమె చాలా ధన్యురాలు మరియు సరళమైన స్వభావాన్ని కలిగి ఉందని మరియు చాలా విశ్వాసపాత్రురాలు మరియు నిజాయితీపరురాలు అని ఆయన రాశారు. ఆమె ఎల్లప్పుడూ ఇతరులకు సేవ చేసేది మరియు తనకంటే పేదవారికి ప్రాధాన్యత ఇచ్చేది. ఆమె కుమారుడు అతౌల్ మోమిన్ జాహిద్, కష్ట సమయాల్లో కూడా, ఆమె తనకోసం ఖర్చు చేయడం కంటే ఇతరులకు సహాయం చేయడానికి ప్రాధాన్యత ఇచ్చేదని పేర్కొన్నాడు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెపై కూడా తన క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాక.

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

అహ్మదియ్య జమాత్‌లో ఒక వాక్యమును ప్రతి స్త్రీ, పురుషుడు, పిల్లలు, పెద్దలు గుర్తించెదరు. అదేమనగా " నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదను".

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 70, 1985 ఇంగ్లాండ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) కూడ మనకు ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ కల్పించెను. సాధారణముగా ఖలీఫాలు వారి ఉపన్యాసములలో మరియు ఉపన్యాసకులు వారి ఉపన్యాసములలో, రచనలలో ఈ వాక్యమును ప్రస్తావించెదరు. బైఅత్ నిబంధనల సారాంశము కూడ ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చెదననుదే. అదే విధముగా బైఅత్ పదాలలో కూడ మనము ఈ పదాలను ఉచ్చరిస్తూ ఉంటాము. మొత్తమునకు ఈ వాక్యము ప్రతి అహ్మదీ వాగ్దానము. దీనిపైనే అతని బైఅత్ ఆధారపడి యున్నది. అంతేగాక జమాత్‌తో, ఖిలాఫత్‌తో అనుసందానికి కూడ ఇదే ఆధారం. ఒక వేళ ఇలా కానిచో బైఅత్ వాగ్దానము అసత్యమౌతుంది. అదేవిధముగా బైఅత్ ప్రకటణ మరియు అల్లాహ్ అనుగ్రహ సంభాషణలన్నియు కేవలం మాటలుగానే మిగిలిపోవును. అందులకే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఒక చోట ఇలా తెల్పిరి.

" ఎవరైన నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాముఖ్యత నిచ్చెదనని ప్రకటించుకొనిన పిదప వారి ఆచరణలలో తమ నిజాయితిని మరియు వాగ్దానపు విశ్వాసాన్ని ప్రదర్శించనిచో అల్లాహ్ కు అట్టివారి అవసరం లేదు"

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 71, 1985 ఇంగ్లాండ్)

కావున మనలో ప్రతి ఒక్కరు ఈ విషయంను ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలసిన అవసరం ఎంతైనా గలదు. అదేవిధముగా ఈ వాక్యములో ధార్మిక విషయములో ప్రాపంచిక వస్తువులు ఎలాంటి ఆటంకములను కల్గించకూడదనే స్పష్టత గలదు. ధర్మము అనగానేమి ? ధర్మము అనగా అల్లాహ్ ఆజ్ఞలను అనుసరిస్తూ మన జీవితాలను కొనసాగించడం, మన ప్రతి ఉచ్చరణ ఆచరణలతో అల్లాహ్‌ను సంతోషపెట్టడం, దైవానుగ్రహం వలన జమాత్‌లోని అధికులు ధార్మిక విషయంలో ఆటంకం కల్గించే ప్రాపంచిక విషయాలను దూరం చేయుటకు ప్రయత్నించుచున్నారు. కాని అందరి ప్రయత్నం ఒకే విధముగా ఉండదనేది కూడ వాస్తవమే. ఎందుకనగా ఒక్కొక్కరి అవగాహన స్థితులు ఒక్కోరకంగా నుండును. అదే విదంగా ఇతర శక్తులు, సామర్థ్యములు కూడ భిన్నంగా నుండును. ఐనను అల్లాహ్ తాలా మన సంకల్పంను తెలుసుకొను వాడు, అందుకే వారి సామర్థ్యములకు అనుగుణముగా వారిని అనుగ్రహించును. కావున ఈ వాగ్దానమును నెరవేర్చుటకు ప్రాథమికంగా పావన సంకల్పం ఉండవలెను. అందులో ఎలాంటి ఆక్షేపణలు కపటములు ఉండకూడదు. ప్రాపంచిక విషయాలలో కూడ ఒక్కొక్కరి స్థోమత ఒక్కోరకముగా ఉండటంను మనము గమనిస్తూనే ఉన్నాము. కొందరి ప్రయత్నములు పరిమితమై ఉండును. ఎందుకనగా వారి అవగాహన శక్తి దానిని సాదించుటలో పరిమితమై ఉండును, లేదా కొన్ని సందర్భాలలో ఇతర అవసరములు వారికి ఆ సాధనలో ఆటంకం కల్గించడం వలన ఆ ప్రయత్నములు పరిమితమై ఉండును. కొందరి ప్రయత్నములు విస్తృతంగా ఉండును. మరియు సరైన విధానంలో జరుగును. ఏ లక్ష్యాన్ని సాధించాలనుకున్నారో వారి దృష్టి కేవలం దానిపైనే కేంద్రీకరించబడి ఉంటుంది. చివరికి వారు దానిని పూర్తిగా సాధించి తీరుతారు.


హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) కూడ ఈ విషయంను గూర్చి వివరించిరి. వాటి నుండి ప్రయోజనం పొందుతు వాటి ఆధారంగా ఇచట నేనుకొద్దిగా వివరించెదను. ప్రత్యేకించి సంఘటనల రూపంలో గలవు, పరిమిత స్థాయిలో చేయు ప్రయత్నములు, లక్ష్యసాధన కొరకు చేయు ప్రయత్నముల గూర్చి ఒక సాధారణ ఉదా॥ వారు ఇలా తెల్పిరి. ఎంత అత్యవసర పని ఎదురైనప్పటికిని, వారు నడుస్తూనే వారి దుస్తువులపై చాలా శ్రద్ధ చూపెదరు. వారి దుస్తువులు ముడతలు పడకూడదని, కోటు పై అసంధర్భ నాలు ప్రోగులు కన్పించకూడదని,లేదా కుట్లు ఏర్పడకూడదనే విషయాలపై శ్రద్ధ తీసుకొందురు. వారు త్వరగా ఎక్కడికైన వెళ్ళవలసినను, కొద్ది కొద్ది సమయానికి వారు దుస్తువులను సరి చేసుకొందురు. దీని మూలముగా త్వరగా చేరుకోవాలనే ఆర్భాటంలో మార్పులు వచ్చును. ఇవి కేవలం నాటి ఉదాహరణలే కావు, నేడు కూడ ఇలాంటి ఉదాహరణలు చోటు చేసుకుంటున్నాయి. మన ఆసియా ఖండంలో స్త్రీ, పురుషుల పరిస్థితులు ఎలా ఉండుననగా కొన్ని సందర్భాలలో వారి శ్రద్ధ అంతయు కేవలం వారి దుస్తువులపైనే ఉండును, ఐనప్పటికి కొందరిలో ఫ్యాషన్‌పై ఆసక్తి ఉన్నను, ఫ్యాషన్‌ను ఫాలో ఐనప్పటికి వారి ముందు ఏదైన లక్ష్యం ఉన్నచో వారు వారి ఫ్యాషన్‌ను విడిచి లక్ష్య సాధన కొరకు దుస్తువుల మేరుగులను ప్రక్కనపెట్టి శ్రమించవలసి వచ్చినచో శ్రమించెదరు, విశ్రమించే సమయంలో విశ్రమించెదరు, అవసరమైతే దుమ్ము దూళిలో కూడ పని చేయవలసినప్పుడు నిర్మొహమాటంగా పని చేయుదురు, ఎందుకు ? ఎందుకనగా వాస్తవానికి వారి సంకల్పం వారి లక్ష్య సాధనే, మనము దానిని సాదించవలెననే పట్టుదలే కారణములు, అందుకోసం వారు ఏ విషయాన్ని లెక్క చేయరు, ఖరీదైన కోటు, తెల్లని వస్త్రములు వారి సాధనలో ఆటంకం కల్గించవు.

ఈ విషయంను మరి కొంచెం వివరిస్తు జనులు తమ ఉద్దేశం కొరకు ఏ విధంగా ప్రపంచ కోరికలను త్యాగము చేయుదురో ఒక ఉదాహరణను హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరో చోట ఇలా వివరించిరి, ఇది ఇంగ్లాండ్ చరిత్రకు సంబంధించిన అంశం, చరిత్ర ఈ సంధర్భమును వివరించెను.సుమారు ప్రథమ ఎలిజిబెత్ రాణిగారు, వారికి 1558 లో కిరీటం లబించెను, సుమారు 45 సం॥ వరకు రాణిగా భాధ్యతలు నిర్వర్తించిరి, కీర్తి ప్రతిష్టలు పొందిన రాణి, వారి సమయంలోనే ఇంగ్లాండ్, పేరు ప్రఖ్యాతులకు పునాది గాంచినది, ఆ రాణిని గూర్చిన ప్రచారం ఏమిటనగా : వారి ఆస్థానములో కను విందు చేయు దుస్తువులు, విలువైన వస్త్రములతో అలంకారమైన వ్యక్తులను చూడాలనుకునే వారు, విలువైన, అందమైన దుస్తువులు దరించని వారికి ఆస్థానంలో ప్రవేశించే అనుమతి లేకుండెను, అందుకోసమే వారి చుట్టుప్రక్కల ఖరీదైన వస్త్రములు దరించువారు, అలంకార ప్రియులైన యువకులు ఎల్లప్పుడు వారి వెంట ఉండేవారు, ఒకసారి వారి సమీప బందువులతో దారివెంట వెళ్ళు చుండగా ఒక చోట బురద కన్పించెను, నేడు ఇచట పటిష్టమైన దారులు కలవు కాని, నాడు మట్టి దారులు మాత్రమే ఉండేవి, ఏమైనప్పటికి ఆమె వెళ్ళుచుండగా దారిలో బురద కన్పించెను, ఆ సమయంలోవారి వెంట ఇంగ్లాండ్‌కు చెందిన సముద్ర నౌకాయాన కమాండర్ ఇన్‌చీఫ్ ఉండిరి, అధిపతి, రాణిగారి సమీపుడు, విశ్వాసపాత్రుడు అలంకార ప్రియుడు, ఉన్నతమైన దుస్తువులు దరించేవారు, దారిలో బురదను చూసినప్పుడు అతడు దరించిన అతి విలువైన కోటు, కేవలం ఆస్థానంలో ప్రత్యేక సందర్భాలలో మాత్రమే దరించే కోటును విప్పి కొద్దిగానున్న ఆ బురదపై వేసెను, ఇంత విలువైన కోటును బురదపై వేయు దృశ్యం రాణిగారికి విచిత్రంగా కన్పించెను, ఆమె ఆశ్చర్యంతో అతనిని అడిగెను, ఆ కమాండర్ పూర్తి పేరు సర్ వాల్టర్ రిలే, రిలే ఏమి చేస్తున్నావు ? వెంటనే ఆ అధికారి రాణి గారి పాదము లేక చెప్పులకు బురద అంటడం కన్న రిలే కోటుకు బురద అంటడం ఇష్టమని సమాధానమిచ్చెను. అతని ఆ సమాధానం రాణి గారికి చాలా సంతృప్తినిచ్చెను. ఆ తరువాత ఆ అధికారికి బహుమానములు, కానుకలు పెరుగసాగెను, అతను ఉన్నత హోదా కు చేరుకొనెను. కాని తదుపరి జిమేజ్ ప్రథమును కాలంలో ఆ అధికారిని ద్రోహిగా పేర్కొంటు అతనికి మరణ శిక్ష విధించడం జరిగినది, ఏమైనప్పటికి అ అధికారి ఆ రాజు కాలంలో కూడ దేశ ప్రగతికి ఎన్నో కార్యక్రమములు చేపట్టెను. దక్షణ ఆఫ్రికాలో యుద్ధాలు చేసెను, ఐనప్పటికి అతను శిక్షించబడెను.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 12, పుట 78, 79)

ఈ ఉదాహరణల ద్వార మనకు గుణపాఠం లభిస్తుంది, రిలే ఒక అధికారి ఐనప్పటికి, ఆ అతి విలువైన, ఘనత గల వస్త్రములు దరించినప్పటికి కూడ, రాణి విషయంలో అతని కోరికలన్నింటిని త్యజించడం జరిగినది, కేవలం ప్రపంచ రాణి ఆనందం కొరకు తమ కోరికలను త్యజించినచో, అతి విలువైన కోటును కూడ త్యాగం చేయుటకు సిద్ధపడినచో, తన వేశాదారణలో మార్పు చేసుకున్నచో, మనము మన ధర్మము అభివృద్ధి కొరకు, ఇస్లాం వ్యాప్తి కొరకు, ధర్మము పటిష్టత, దాని

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

స్థిరత్వం కొరకు, అంతేగాక మనలను సృష్టించిన దైవ సంతోషం కొరకు మనము ఎన్ని విధాల త్యాగాలు చేయవలెనో ఆలోచించుకొనవలెను.

రాణిపై రిలేకున్నంత ప్రేమైన మనకు మన లక్ష్య సాధనలో ఉండకూడదా ? ప్రాపంచిక రాజులను సంతృప్తి పరచిన పిదప కూడ చివరికి అతనికి అంతటి కఠినమైన శిక్ష విధించబడెను, కాని అల్లాహ్‌ను సంతృప్తి పరచి, అతని అనుగ్రహాన్ని పొంది మానవుడు ఈ ప్రపంచములో అతని బహుమానాలను పొందగలడు,అంతేగాక అతని అంతము శ్రేష్టమైనదిగానే ఉండును.

మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది ఏమనగా కేవలం లక్ష్యసాధన గొప్పదిగా, ఉన్నతమైనదిగా ఉండినచో సరిపోదు, దానిని సాధించుటకు త్యాగం మరియు అంకిత భావం కూడ దానికి దీటుగా ఉండవలెను, ఏరోజైతే మన ప్రపంచ కోరికలపై ధార్మికత ఆధిక్యతను సంతరించుకొనునో మనకు అల్లాహ్ అనుగ్రహం లభించును, అనగా మన ధర్మము ప్రపంచముపై ఆధిక్యత పొందాలి, అల్లాహ్ తాలా ప్రపంచ సాధనను వ్యతిరేకించలేదు, అల్లాహ్ నిషేధించని ప్రపంచపు ఏ వస్తువునైనా సాధించటంలో తప్పు లేదు, విలువైన దుస్తువులు దరించుట, ఆరోగ్యకరమైన ఆహారమును తీసుకొనుట, అందమైన భవనాలలో నివసించుట, వాటిని అలంకరించుకొనుట, వీటిలో ఏదియును అక్రమమైనవి కావు, ఇవన్నియు క్రమమైనవే, కాని ఈ వస్తువులు ఇస్లాం అభివృద్ధిలో ఆటంకాలైనచో ఇవన్నియు అక్రమమైనవి. ప్రజలు వివాహం చేసుకుంటారు, రూపురేఖలు సరిగా లేని అమ్మాయిని వివాహం చేసుకొనుము అని ఏ షరియా ఆదేశించడం లేదు, కాని ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు కేవలం ప్రపంచ ప్రయోజనాలే కాక అమ్మాయి ధార్మిక స్థితిగతులను పరిశీలించుము అనునది కూడ అవసరమే.

(సహీ బుఖారీ, కితాబున్నికాహ్........)

మీ స్త్రీలు మీ ఆరాధనలలో ఆటంకులు కారాదు అని షరియా ఆదేశించుచున్నది, స్త్రీలు నమాజుల నుండి దృష్టి మరల్చు వారు కాకూడదు, ఒకవేళ మన యువతీ యువకులు ఈ విషయంను దృష్టి యందుంచుకొనినచో, వారి తల్లిదండ్రులు కూడ ధార్మికతకు ప్రాధాన్యతనిచ్చినచో గృహసమస్యలన్ని స్వయముగా పరిష్కారమగును, మరియు విశ్వాసికి గల లక్ష్య సాధన కూడ సాధ్యమగును, అల్లాహ్ అనుగ్రహంను కూడ పొందగలడు.

అదే విధముగా వస్త్రములు, ఖరీదైన వస్త్రములు దరించుటను నిషేధించలేదు, కాని ధార్మిక కార్యములకు ఆటంకం కలుగునంత శ్రద్ద ఆ ఖరీదైన వస్త్రముల వైపు కనబర్చుటను నిషేధించబడినది, ఇతర ప్రాంతములకు వెళ్ళినచో దుస్తువులు దూళిమయమగునని ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలెను, ఎల్లప్పుడు ధార్మిక సేవా కార్యక్రమముల కొరకు సిద్ధంగా నుండవలెను, అంతేకాకుండా నమాజ్‌లో ఏకాగ్రతను కేంద్రీకరించకుండ ఉన్నతమైన దుస్తువులను దరించాను, ఇస్త్రీ చేసిన వస్త్రములను దరించాను అని మనసును దుస్తువులపై మళ్ళించరాదు.

ఏమైనప్పటికి ఏనాడు మీరు ధార్మిక కార్యక్రమములను మరచిపోకూడదు, అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత ఇచ్చిన వారగుదురు, అదే విధముగా రుచికరమైన వంటలను నిషేదించలేదు, కాని ఆ వంటకాలు మీ ధార్మిక కార్యక్రమాలలో ఆటంకం కల్గించునట్లు ఉండకూడదు. కావున మనము ఎల్లప్పుడు మన కార్య నిర్వాహనపై దృష్టి కేంద్రీకరించుకొనుచు ధార్మిక కార్యకలాపాలలో ఆటంకం కల్గించు పనులను దూరం చేసుకొనవలెను.

ఈ సందర్భంను అనుసరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా ఉపదేశించిరి, రెండు రకాల వ్యక్తులను మనము ప్రపంచంలో చూస్తుంటాము, అందులో ఒక్కరు ఇస్లాంను స్వీకరించి ప్రపంచ వ్యాపార వ్యవహారములలో నిమగ్నమైపోతారు, అలాంటి వారిపై షైతాను ఆధిపత్యం వహించును, వీరు పూర్తిగా ప్రపంచంలోనే నిమగ్నమైపోతారు, మరల ఇలా ఉపదేశించిరి. వ్యాపారం చేయడం తప్పు అని తెల్పడం లేదు, పొరపాటు కాదు, సహాబాలు వ్యాపారాలు కూడ చేసేవారు, ఐనను వారు ధర్మమునకు ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చేవారు, వారు ఇస్లాంను స్వీకరించిన తర్వాత హృదయాలను పరిమళింప జేసే నమ్మకమైన ఇస్లాంకు సంభందించిన వాస్తవ జ్ఞానాన్ని పొందిరి, ఈ కారణం వలనే అనేక సంధర్భాలలో షైతాన్ దాడులనుండి కూడ వారు వెనుకంజ వేయలేదు, నిజాయితిని వ్యక్తపరచడంలో కూడ వారికి ఏ విషయం ఆటంకం కల్గించలేదు. మరల ఇట్లనిరి, ఎవరైతే పూర్తిగా ప్రపంచ బానిసై ఉందురో వారు చివరికి ప్రపంచ ప్రేమికులుగానే మిగులుదురు. అలాంటి వారిని షైతాను లోబర్చుకుంటుంది, వారిపై ఆధిపత్యంను చెలాయిస్తుంటుంది. రెండో వర్గం కేవలం ధార్మిక అభివృద్ది కొరకు కృషి చేస్తు ఉంటారు, ఈ వర్గంను దైవ వర్గీయులుగా పేర్కొనడం జరుగుతుంది, అంతేగాక వారు ఎల్లప్పుడు షైతానుపై విజయము సాదిస్తూనే ఉంటారు.

(మల్ఫూజాత్ సంపుటి, 3, పుట 193, 194, 1985)

ప్రారంభములోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఉపదేశంను ప్రస్తావించినట్లు ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చినచో బైఅత్ ఉద్దేశము పూర్తి అగును, అంతే గాక దాని భావాన్ని పొందడం కొరకు ప్రాపంచిక పనులతో పాటు ధార్మిక అవగాహనను మరియు దానిని తమపై క్రమబద్ధీకరించుకోవడం కూడ చాలా అవసరం, ధార్మిక అవగాహన లేనిచో ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చే ధర్మము అనగా ఏమిటో తెలియరాదు, ఇప్పుడు ఇస్లాం ప్రాథమిక సూత్రాలలో నమాజు ఒక ప్రధాన అంశం, ఐనప్పటికి ముసల్మానులలో అనేకులు ఒక విధముగా తెల్పినచో 80% కన్నా అధికులు నమాజును సల్పటం లేదు, ఒకవేళ అకస్మాత్తుగా ఏదో ఒక నమాజును సల్పవలసి వచ్చినచో వేగంగా, తొందరగా ఎవరో బలవంత పెట్టినట్లు నమాజు సల్పుదురు. అందులకే హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి, ప్రముఖులలో అధికులు నమాజు సల్పుటలో నిర్లక్ష్యం వహించుదురు, ఆ విధముగానే నవాబులు, జాగీర్‌దారులను గూర్చి వివరించుచు ఇలా వ్రాసిరి, వారి దృష్టిలో సామూహిక ప్రార్ధన ఒక సాదారణ ముసల్మానుకు పందిని భుజించునట్లుగా నుండునని.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 12, పుట 80, 29 మార్చి 1929)

అనగా చాల అయిష్టతతో సలుపుదురు, ఇది కేవలం నాటి కాలం నాటి విషయం కాదు, నేడు కూడ నేను తెల్పినట్లు ధనికులలో అధికులు ఏ మాత్రం ధనం లభించిన లేదా ధనికులైన వారు నమాజ్‌లనుండి దూరమౌతుంటారు, ఒకవేళ వారు నమాజ్ చేసినచో నమాజ్ చేయు విధానం వారికి సరిగా తెలియదు, నమాజ్ సల్పువారు మానవుల హక్కులను కాపాడుతూ వుంటారు, నమాజ్‌లు పవిత్ర మార్పును కల్గించునని అల్లాహ్ ఖురాన్ మజీద్‌లో తెలిపెను, నేడు చర్చించదగిన విషయం ఏమనగా పాకిస్తానులో అహ్మదీయేతర ముస్లింల మస్జిదులు అధికులతో నిండుచున్నవి, అదే వాస్తవమైనచో ఆ అసంఖ్యాకుల వలన నమాజ్ చేయు వారిలో ఎలాంటి మార్పు కల్గుచున్నది ? ముల్లాలు మరియు ప్రసంగీకుల వెనుక నమాజ్ చేయు వారికి వారు కేవలం ద్వేషంను తప్ప మరొకటి ఏమి భోదించుచున్నారు ? అందుకే ఆ నమాజీకుల సంఖ్య అధికమైనప్పటికి, ద్వేషపూరిత భావాలు కూడ అధికమౌచున్నాయి. మన వ్యతిరేకతలో వారు చేయుచున్నది కొనసాగించడమే గాక వారిలో వారే ఒకరినొకరు హింసించుకొనుచున్నారు, దీనికి కారణం వారి ప్రార్ధనలు ధర్మముకు ప్రాముఖ్యత నిచ్చుటకు కాదు, ప్రపంచ సాధన కొరకు మాత్రమే. చూడటానికి మాత్రం ఒక గొప్ప ఉద్దేశంతో మస్జిద్‌లో ప్రవేశించుదురు, కాని అంతర్గతంగా వారి మనసులో ప్రపంచ కోరికలుండును. కావునా ఉన్నతమైన లక్ష్య సాదన కొరకు మన ఆలోచనలను కూడ ఉన్నతంగా చేసుకోవలసి యుండును. అంతేగాక త్యాగాలు కేవలం స్వంత ప్రయోజనాలకు కాకుండా అల్లాహ్ అనుగ్రహము కొరకు అంకితం చేయవలెను, ఒకవేళ ఈ అసంఖ్యాకులు అల్లాహ్ హక్కులతో పాటు, మానవుల హక్కులను నెరవేర్చవలెను అనే ఉన్నత లక్ష్యసాధన దృష్ట్యా మస్జిద్‌లో ప్రవేశించినచో, ధర్మ వ్యాప్తి, ఇస్లాం స్థిరత్వం కొరకు ప్రయత్నించినచో వారి ప్రార్ధనలన్నియు వృధానే, సాధారణ ముసల్మానుల బాధలు అహ్మదీయులమైన మనకు గతంను మించి వారివైపు శ్రద్ద కనబర్చునవిగా కావలెయును, మనము

| అహదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దువా ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| అహదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దువా ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

ధర్మముకు ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చు వాగ్దానము లేదా వాక్యమును ఏవిధముగా అర్ధం చేసుకున్నాము, లేదా ఏవిధముగా అర్ధం చేసుకోవలయునో తెల్పునది కావలెయును.

మనము అల్లాహ్ హక్కులను చెల్లించుచు మానవుల హక్కులను చెల్లించవలసి యున్నది, అంతేగాక ఇస్లాం ధర్మపు వ్యాప్తి కొరకు, దాని స్థిరత్వం కొరకు పాటుపడవలసి యున్నది, అలా ఐనచో మనము కోరుకున్నంత వరకు ప్రపంచ సాధనాలనుండి లబ్ది పొందుట మనకు అనుగుణమగును, ఇస్లాం యొక్క అద్భుతమైన సందేశాన్ని ప్రపంచంలో వ్యాపింపజేయు భాద్యత మనకు అప్పగించబడినది, దానిని మనము నెరవేర్చవలెను, ఖురాన్ మజీద్‌ను కూడ అనేక భాషలలో అనువదించవలసిన బాధ్యత మనపైనే గలదు, దానిని కూడ పూర్తిచేయవలెను, మస్జిదులు కూడ ప్రతిచోట నిర్మించవలసియున్నది, తద్వార నిజమైన భక్తులను తీర్చిదిద్దు భాగ్యమును మనము పొందగలము, దానిని కూడ నెరవేర్చవలసి యున్నది, ప్రపంచపు అన్ని దేశాలలో మనము ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయవలసి యున్నది, మానవ విలువలను ఉన్నత స్థాయికి చేర్చవలసిన బాధ్యత కూడ మనపై గలదు, ఒకవేళ ఇవన్నియు మనము ప్రపంచ సాధనతో పాటు కొనసాగించినట్లయితే ప్రపంచ సాధన కూడ ధర్మ బద్దమే, అలా కానిచో మన క్రమబద్ధమైన పనులు కూడా నిషేదితమే.

ఒకవేళ కొత్త ఐ ఫోన్ కొనదల్చినచో లేదా ధనం రావడం వలన కారు కొనవలసి వచ్చినచో లేదా దుస్తువులు కొనవలసి వచ్చినచో ఆ వస్తువుల కొనుగోలు కొరకు మనము చందాను సరైన సమయములో చెల్లించని యెడల ఆ నిత్యవసర వస్తువులు కూడ మనకొరకు నిషేదిత వస్తువులుగా మారును, లేదా ఒక చోట మస్జిద్ నిర్మాణం జరుగుచున్నచో అచటి ప్రజలు వారి స్వంత ప్రయోజనాల కొరకు వెచ్చించుచున్నచో అవి మనకు లేదా ఒక సాధారణ మానవునికి సాధారణ పరిస్థితులలో అనుమతించదగినవే అయినప్పటికి అట్టి పరిస్థితులలో అవి నిషేదితమైనవిగా భావించబడును. ఒహద్ యుద్ద సమయములో ఎన్నోరోజుల నుండి ఆకలిగొని యున్న ఒక సహాబి, విజయ స్థితి నెలకొనిన తర్వాత యుద్ధం చేస్తూ పక్కకు తప్పుకొని తన వద్దనున్న ఎండిన ఖర్జూరములు తినసాగెను, ఆ సమయములో అవే అతని భోజనము, ఆ స్థితిలో అతను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడయ్యారనే అసత్యపు వార్త వ్యాపించగా, అది వినిన ఆ సహాబి వెంటనే తన వద్దనున్న ఖర్జూరమును విసిరివేసి, సైన్యములో చేరి చివరికి అమరుడయ్యెను. ఆ సమయములో అతడు తన శరీరాన్ని ఆకలిని లెక్క చేయకపోవడమే గాక ఆ ఖర్జూరములు తినడం కూడ పాపంగా భావించెను, ఎందుకనగా ఆ సమయములో ధర్మము ఖర్జూరములు తినడం పాపంగా భావించెను, కావున ధార్మిక విషయములో ఏ పని ఆటంకమును కల్గించునో ఆ పని ఎంత గొప్పదైన, ఉన్నతమైనదైన అది నిషేదితమైనదే. మరియు ఏ విషయమైతే ధార్మిక వ్యవహారానికి ఆటంకం కలుగచేయదో, అది ఎంత చిన్నదైన చెడుగా భావించబడదు, కావున మనలో మన హృదయ స్పందనలను అల్లాహ్ అనుగ్రహములను పొందుటకు అనుగుణమగు దృక్పధంను కల్పించు కొనవలసిన అవసరం ఎంతైనా గలదు.

అల్లాహ్ తాలా మనోభావాలను గుర్తించగల్గుతాడు, మనో భావాలను గుర్తించే విషయంలో గల ఉల్లేఖనం ఏమనగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకమారు మస్జిద్‌లో కూర్చుని యుండిరి, అనుచరులు కూడ మహా ప్రవక్త (స.అ.వ) వెంటనుండిరి, ఈ వ్యవధిలోనే ముగ్గురు వ్యక్తులు మస్జిద్‌లోకి ప్రవేశించిరి, వారిలో ఇద్దరు రసూలె కరీం (స.అ.వ) సన్నిదిలో నిల్చునిరి, మరొకరు వెళ్ళిపోయెను, ఆ ఇరువురిలో కూడ ఒకరు రసూలె కరీం (స.అ.వ) సమీపంలో కొంత చోటు ఖాళీగా ఉండగా ఆ చోటున కూర్చొనెను, రెండవ వ్యక్తి అనుచరుల చివరన తాను నిలబడిన స్థానంలోనే చోటు ఉన్నందున అచటనే కూర్చొనెను, మూడవ వ్యక్తి మస్జిద్‌లో చోటు లేదని భావించి వెళ్ళిపోయెను, నేను ఆ ముగ్గురు వ్యక్తుల స్వభావం తెల్పవలెనా ? వారిలో ఒకరు అల్లాహ్ సన్నిదిలో రక్షణ కోరుకొనగా అతనికి రక్షణ లభించెను, అతడు నా సమీపంలో ఆసీనుడైన వ్యక్తి. రెండో వ్యక్తి బిడియపడెను, అల్లాహ్ కూడ అతని పట్ల బిడియంను ప్రదర్శించెను, అనగా అతను ఆ సమావేశంలో కూర్చొవడం అతని పాపముల విముక్తికి కారణమయ్యెను, అతను బిడియం ప్రదర్శించెను, అల్లాహ్ అతనిని కప్పి పుచ్చెను. మూడవ వ్యక్తి అల్లాహ్ తాలాతో దూరంగా వెళ్ళెను, అల్లాహ్ కూడ అతని నుండి దూరంగా నుండెను. (బుఖారి, కితాబుల్ ఇల్మ్)

ఈ ముగ్గురు వ్యక్తులు ప్రవేశించుట, కూర్చొనుట మరియు వారిలో ఒకరు వెళ్ళిపోవుట, చూడటానికి సాధారణ విషయమే ఐనను ఆ మూడవ వ్యక్తి దృష్టిలో సంభాషణ నావరకు చేరనప్పుడు ఇక్కడ కూర్చొవడం వృధా అని భావించెను, కాని వారి ఈ పనులన్నియు, వారి ద్వారా ప్రదర్శించబడినవి, వీటి అనుబంధం వారి హృదయాలలో ఉన్నందున హృదయంలో కల్గినవి. వారి మనోభావాలు అవి, అంతేగాక అల్లాహ్ తాలా దృష్టి మనోభావాలపైనే ఉండును, వాటి ఫలితాలు కూడ వారి మనో భావాలకనుగుణముగానే ఉండును, అందుకోసమే ఫలితాల దృష్ట్యా మరియు ప్రయోజనాల దృష్ట్యా మనోభావాలు చాలా ముఖ్యమైనవి, ఇది గుర్తుంచుకొనవలసిన విషయము, అందుకే అల్లాహ్ తాలా కూడ వారి ప్రకారమే వ్యవహరించెను, అల్లాహ్ తాలా మనోభావాలను గుర్తెరుగును, అతను వారిని వారి మనోభావాల ద్వారా ఎవరు ఎంత వరకు ముందుకు సాగుదురని పరీక్షించెను, మరియు ఎవరు సోమరితనమును ప్రదర్శించుదురని కూడ తెలుసుకొనెను, మొదటి ఇద్దరికి వారి సంకల్పంనకు అనుగుణంగా బహుమానాలు లభించినవి కాని మూడవ వ్యక్తి దురదృష్టవంతుడే గాక కోపానికి కూడ గురైనాడు.

కావున విశ్వాసులందరు తమ లక్ష్య సాధన కొరకు ఎంత వరకు త్యాగాలు చేయుచున్నారో పరీక్షించుకోనవలెను, ఒక వేళ అతను చేయవలసినన్ని త్యాగాలు చేసినచో అతను తప్పక అల్లాహ్ సహాయమును, ప్రయోజనాలను పొందును, త్యాగము ఏనాడైనా స్థోమతకు అనుకూలంగా నైన లేదా అవసరముకు అనుగుణముగానైనా ఉంటుంది, ఎల్లప్పుడు స్థోమతకు అనుగుణముగానే త్యాగాలు చేయవలెయుననడం సరైనది కాదు, కొన్ని సందర్భాలలో శాసనాల అవసరంనకు అనుగుణముగానే త్యాగాలను కోరడం జరుగుతుంది. ఉదా॥ కొందరు నిలుచున్న చోటుకి ఒక బాటసారి వచ్చి నూరు రూపాయలు అడిగినచో అతని అవసరం సరైనదే ఐనచో వారిలో కొందరు లేదా అచట నిల్చున్న వారు తమ స్థోమతను బట్టి అతని అవసరంను పూర్తి చేయుదురు, ఐనను మరో పది రూపాయులు తక్కువైనచో ఇంతలో మరెవరైన స్థోమతగల వ్యక్తి వచ్చినచో, అతను కోరుకున్నచో అతను ఒక్కడే ఆ బాటసారి అవసరంను తీర్చగలడు, లేదా అవసరానికనుగుణముగా అతనికి కావలసిన పది రూపాయల సహాయము చేయకల్గినచో, ఈ సహాయము అతని అవసరానికి అనుగుణముగా చేయబడినదగును. అతని స్థోమత ఇంతకు అధిక రెట్లు ఉన్నను, అవసరంను మాత్రమే తీర్చబడినదగును. ఇది అవసరంనకు తగిన త్యాగము అనబడును, దీనిని ఆ స్థోమతగల వ్యక్తి పావన సంక్పలంతో చేసినచో, దీని ప్రతి ఫలం కూడ అతనికి చేరును. అదే విధముగా చందాను గూర్చి ఏదైన విన్నపం చేసినచో ప్రజలు వందలలో, వేలలో చందాలు ఇచ్చెదరు. కాని ఒక పేదవాడు అతని స్థోమతను బట్టి కొన్ని రూపాయలే చందా ఇచ్చినను హృదయములను గుర్తెరుగు అల్లాహ్ వారి వారి సంక్పలంనకు అనుగుణముగా ప్రతి ఫలంలు ఇచ్చును. అలాంటి వ్యక్తులే తమ లక్ష్య సాధనను పొందిన వారగుదురు. అదే విధముగా ఒక ధనవంతుడు కూడ అవసరంనకు అనుకూలంగా కొద్ది ధనమునైన సహాయం చేసినచో ఆ బాటసారికి సహాయంను అందించి తన లక్ష్యంను పొందెను.మరియు ఆ బాట సారి కూడ తన స్థోమతకు అనుగుణముగా లేక అల్లాహ్ అనుగ్రహము కొరకు సహాయం అందిచిన వారితో తన లక్ష్యమును త్వరిత గతిలో చేరుకొనెను.

అందుకొరకే ఒక హదీసులో ఇలా ఉల్లేఖించబడినది. ఒక సందర్భములో మహా ప్రవక్త (స.అ.వ) ఇలా తెల్పిరి, ఒక పైస చందా ఇచ్చువాడు లక్ష రూపాయల చందా ఇచ్చువాని కంటే ఆధిక్యతను సంతరించుకొనును, ఎలా అనగా ఒక వ్యక్తి వద్ద రెండు పైసలు ఉండగా అందులో ఒక పైస అతను చందా ఇచ్చెను, మరొకరు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



లక్షాధిపతి ఐనప్పటికి అతడు కేవలం ఒక లక్ష రూపాయలు మాత్రమే చందా చెల్లించెను, వాస్తవానికి అతని స్థోమతలో లక్ష రూపాయలు చాలా తక్కువ.

(సనన్ నిసాయి, కితాబుజ్జకాత్)

కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసినది ఏమనగా ముఖ్య లక్ష్యం అల్లాహ్ అనుగ్రహమై యుండవలెను. ఆ ఖర్చు వ్యవహారములో ఇరువురి లక్ష్యం అల్లాహ్ అనుగ్రహమే. కావున విశ్వాసి ముఖ్య ఉద్దేషం ఎల్లప్పుడు అల్లాహ్ అనుగ్రహమును పొందునట్లు తమ సంకల్పంను మార్చుకొనవలెను, లక్ష్యం అల్లాహ్ అనుగ్రహమును పొందడమే ఐనచో అందులోనే అతని క్షేమము, విజయములు ఉన్నాయి, అల్లాహ్ అనుగ్రహమును పొందుటకు అనుగుణంగా తమ హృదయాలను క్రమబద్దీకరించుకోవడంలోనే అతని క్షేమము విజయము ఉన్నాయి, దీనినే ధర్మమును ప్రపంచముపై ప్రాముఖ్యతనిచ్చుట అనబడును. నేను తెల్పినట్లు మనకు గొప్ప గొప్ప కార్యనిర్వాహక బాధ్యతలు అప్పగించబడినాయి, గౌరవ మర్యాదలు, ప్రాణాలను కూడ త్యాగము చేయుదుమని మనము వాగ్దానము చేయుచున్నాము, అందుకోసం మనము ఏవిధముగా మన శక్తి యుక్తులను ఉపయోగిస్తూ ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చెదము అని ఎల్లప్పుడు బాధ్యతాయుతముగా ప్రవర్తించవలసి యున్నది. అన్సారుల్లాహ్ సమావేశాలు కూడ నేటి నుండి ప్రారంభమగుచున్నవి, వారు కూడ వారి కార్యనిర్వాహణ కమిటి సమావేశాలలో ఈ విషయంపై ఆలోచించవలెను, ప్రత్యేకించి ఈ సమావేశాల సమయంలో మనలను మనము ఎంత మేరకు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు స్థోమతలను పెంచుకోగలమని పరిశీలించుకొనవలెయును, స్థోమతలను పెంచుకొనవలెయును, పెంచుకొనుటకు ప్రయత్నించవలెను, అన్సారుల్లాహ్ వారు వారి వయస్సు దృష్ట్యా ఇతరులకు మార్గదర్శకులు కావలెయును.

అల్లాహ్ తాలాకు మన వస్తువుల అవసం ఎంత మాత్రం లేదు, ఇది అతని కరుణ మాత్రమే, అతనే ధర్మమునకు ప్రపంచముపై ప్రాముఖ్యత ఇచ్చినచో నా అనుగ్రహము పొందెదరు అని మనకు అవకాశంను కల్పించడం జరిగినది, లేనిచో మన ధనము అల్లాహ్ కు అవసరం లేదు, అల్లాహ్‌కు మనతో గాని ఇతరులతో గాని ఎలాంటి అవసరం లేదు, ఈ సాధనాలన్నియు, వస్తువులన్నియు బంగారం, వెండి, భూమి మొ॥ అన్నియు అతడే సృష్టించడం జరిగినది, అతడు కోరినచో ధార్మిక కార్య నిర్వాహకులకు ఆ సంపదనంతయు పంచిపెట్టగలడు, స్వయంగా ఏర్పాటు చేయగలడు, కాని అతడు మన లక్ష్యంను గుర్తు చేస్తు దానిని సాదించడం కొరకు త్యాగాలు చేయవలెనని ప్రోత్సహిస్తూ అతని అనుగ్రహములకు వారసులము కావలెయునని ఆశిస్తున్నాడు. కేవలం అతడు సంపదలనే ఇవ్వలేదు, సంతానంను కూడ ప్రసాదించెను. అల్లాహ్ తాలా పిల్లల సంస్కరణ మార్గాలను మరో విధముగా కూడ నిర్ణయించగలడు కాని తల్లిదండ్రులకే వారి సంస్కరణ బాధ్యతలను అప్పగించడం జరిగినది, వారి కొరకు మీ సామర్థ్యమును బట్టి ఖర్చు చేయుము, తద్వార వారు ధార్మిక కార్య నిర్వాహణలో ప్రయోజకులు అవుతారు, కావునా ప్రతి అహ్మదీ తల్లిదండ్రుల ప్రధానమైన బాధ్యత ఏమనగా ధార్మిక కార్య నిర్వాహణకు అర్హులు అగునట్లు తమ పిల్లలను తీర్చిదిద్దగలరు, అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదము అను వాగ్దానము మరియు హక్కు పూర్తి అగును, మీ పిల్లలను బాల్యం నుండే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చే అవగాహణ కల్గునట్లు వారిని తీర్చిదిద్దగలరు. అల్లాహ్ తాలా ఈ బాధ్యతలు మనకు అప్పగించి పరీక్షించడం జరుగుతుంది, అదే విధముగా అనుగ్రహించడం కూడ జరుగుతుంది.

ఇచట నేను అన్ని శాఖల అధికారులను కోరునది ఏమనగా ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదము అనే వాగ్దానమును నెరవేర్చు బాధ్యత ఇతరులకన్న తమకు ఎక్కువ గలదని భావించవలెను. ఒక ప్రధాన లక్ష్య సాధన కొరకు వారిని కేటాయించడం జరిగినది, కావునా వారు తమ సామర్థ్యములకనుగుణముగా త్యాగములు చేయవలెను, అదే విధముగా చిన్నస్థాయి, వార్డుల స్థాయి నుండి జాతీయస్థాయి వరకు ప్రతి అధికారి తమ సామర్థ్యమును పరిశీలించుకొనుచు తమ వాగ్దానమును నెరవేర్చుటకు కృషి చేయవలెను. కృషి చేయుటకు ప్రయత్నించవలెయును, అల్లాహ్ మన సంకల్పంను తెలుసుకొనును అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొనవలెను. అంతేగాక పరిపూర్ణ దృక్పధంతో బాధ్యతలు నిర్వర్తించు వారిపై అల్లాహ్ సంవృద్దిని ప్రసాదించును. వారికి తన సన్నిధిలో ఆశ్రయం ఇచ్చును, కావున అధికారులందరు ఈ స్థాయిని చేరుకొనుటకు శత విధాల ప్రయత్నించవలెను, అల్లాహ్ తాలా ప్రతి శాఖాదిపతికి, అహ్మదీయులందరికి, నాతో పాటు మీ అందరికి కూడ ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదము అను వాగ్దానమును నెరవేర్చుటకు అవగాహణను మరియు దానిపై ఆచరించు అవకాశంను అనుగ్రహించు గాక ! ఆమీన్.

**అహ్మదియ్యు జమాఅత్ ఆవశ్యకత** :

హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధ్యాత్మిక సింహాసనంపై మరల కూర్చొబెట్టు కార్య మును పూర్తి చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రప్రథమముగా ముస్లిములకు ఆదేశాలు బహిర్గత రూపముగా, అంతర్గత సారంశమును తెలుసుకొనునంత వరకు ప్రగతి సాదించలేరని తెలిపెను.దీని కొరకు వారు ఒక సంఘమును స్థాపించిరి. ధర్మమునకు ప్రాపంచిక విషయముల కంటె ఎక్కువ ప్రాధాన్యతనిచ్చుదుమను షరతును బైఅతు ప్రతిజ్ఞయందు పొందుపరచెను . చీడపురుగుల వలే ముస్లింలను నాశనము చేయు విషయము కూడ ఇదే. ప్రపంచము వారి చేతికి అందనప్పటికి వారు దాని వైపే పరుగిడుచుండిరి. ఇస్లాం ప్రగతి వారి దృష్టిలో రాజరిక ప్రాప్తి, ముస్లిములనబడు వారి విధ్యా, వ్యాపార అబివృద్ధి మాత్రమే. నామమాత్రపు ముస్లింలవలె గాక ఆచరణయోగ్యమైన ముస్లింలుగా తిర్చిదిద్దుటకు ప్రపంచమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంవచ్చి యుండిరి.దాని నిర్వచనము పవిత్ర ఖురాన్ యందు ఇట్లు గలదు. **“మన్ అస్లమ వజ్‌హాహు లిల్లాహి”** తమ సర్వస్వమును అల్లాహ్‌కు సమర్పించుకొనుము. తమ ప్రాపంచిక అవసరాలను ధార్మిక అవసరాలకు అనుగుణముగా మార్చుకొనుట. ఇది సాధారణ విషయం కాదు. ఇతర ధర్మములకు, ఇస్లాం ధర్మమునకు గల తేడా ఇదియే. మీరు విధ్యను అభ్యసించకుము, వ్యాపారము చేయకుము, పరిశ్రమలను స్థాపించకుము, తమ ప్రభుత్వములను రక్షించుకొనుటకు ప్రయత్నించకుము అని ఇస్లాం ఆదేశించడం లేదు. అది కేవలం మానవుని దృష్టికోణమును, అలోచన సరళిని మాత్రమే మార్చును. సర్వ కార్య పరిష్కార మార్గాలు రెండు. ఒకటి పొట్టుతో లోపలనున్న పప్పును పొందుట. రెండవది పప్పును పొందుట. పొట్టుతో పప్పును పొందుగోరు వాని జయము తప్పనిసరి కాదు. కాని పప్పు పొందు వానికి పొట్టు కూడ లభించును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరుల కృషి ధర్మము కొరకు మాత్రమే ఉండేది, అంతమాత్రమునే వారు ప్రాపంచిక సుఖములు పొందక పోవడం అనేది సత్యదూరము, ధర్మము లభించు వారి వెనుక ప్రపంచము బానిసగా వచ్చును. కాని ప్రపంచముతో ధర్మము పొందడమనేది దుర్లభము. అలా ఏనాడు అది లభించదు. అలాగైతే ఒకప్పుడు మిగిలిన ధర్మముకూడ చేయిజారును. కావున ప్రవక్తల పద్ధతిని అవలంబించి అల్లాహ్ ఆదేశాలననుసరించి ధర్మమును పొందుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశించిరి. వీరు వచ్చినప్పుడు ముస్లిములలో రెండు విధములైన ఉధ్యమములుండేవి, ఒకటి ముస్లిములు బలహీనులైరి కనుక వారు ప్రాపంచిక బలమును పొందుటకు ప్రయత్నించవలెను. వీరి రెండవ ఉధ్యమము ధర్మమును శ్రద్దతో అమలు చేసినచో అల్లాహ్ ప్రపంచమును తప్పక ప్రసాదించును.

ప్రార్ధనా, ఉపవాస వ్రతాల శ్రద్ధ చూపించి, మంచి వారిని పరదాలో నుంచు స్త్రీలవలే చేయు సూఫీల ఉధ్యమము వలే ఇది యున్నదని కొందరు తప్పుగా భావించిరి. వీరు ఈ విధముగా చేసినచో నిశ్చయముగా పప్పు పేరిట పొట్టును పొందు బోధచేయువారు. కాని వీరిట్లు చేయలేదు. మానవుని మేదస్సును పెంపొందించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేసే, తెలివిని చురుకుగా చేయుటకు అల్లాహ్ ధర్మమును ప్రసాధించునని వారు బోధించిరి. నిజాయితిగా ధర్మమును పాటించు వానిలో ధర్మము, నైతిక విలువలను, కార్యములను ఆశించు శక్తిని, త్యాగము, దానములు చేయు స్వభావమును పుట్టించునని వీరు బోధించిరి. మీరు ప్రార్ధనలు సలుపుము, ఉపవాస వ్రతమునాచరించుము, హజ్ చేయుము, జకాత్ చెల్లించుము, కాని ఆ ప్రార్ధనలు, ఆ ఉపవాసాలు, ఆ హజ్, పవిత్ర ఖురాన్ చూపినట్లుండవలెను. పవిత్ర ఖురాన్ మిమ్ములను గుంజిల్లు తీయమని కోరడం లేదు, మీరు ఉపవాసము ఉండుమని గాని, నిరార్ధకముగా తమ దేశమును విడుచుటకు గాని, తమ సంపత్తిని వ్యర్ధపరుచుకొనుమని గాని కోరడంలేదు. ప్రార్ధనను గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు చెప్పెను, **“ఇన్న స్సలాత తన్‌హ అనిల్ ఫహషాయి వల్ మున్కరి”** ప్రార్ధన మీనుండి దౌష్ట్యమును, నిరాకరణను దూరము చేయును. పవిత్ర ఖురాన్ తెల్పిన ఫలితము మీప్రార్ధన నుండి రానిచో మీ ప్రార్ధన ప్రార్ధన కాదు, ఉపవాస వ్రతమును గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు నుడివెను **“ల అల్లకుమ్ తత్తకూన్”** మీపై ఉపవాస వ్రతము నిర్ణయించబడినది. మీరు ఉపవాస వ్రతము ఆచరించినప్పుడు పై ఫలితము రానిచో మీరు ఉపవాస వ్రతమును గాక ఉపవాసమును మాత్రమే పాటింతురని మిమ్ము ఉపవాసమునకు గురి చేయు ఉద్దేశ్యము అల్లాహ్‌కు లేదు. హజ్‌ను గూర్చి ఇట్లు నుడివెను: ఇది తిరగబడు ఆలోచనలను ఆపి, పరస్పర జగడములను

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 27 NOV 2025, Issue No - 48

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

రూపుమాపును. అనగా హజ్ తిరుగుబాటు తనమును, వ్యసనమును, దౌష్ట్యములను, కలహాలు దూరము చేయు సాధనము. ” జకాత్‌ను గూర్చి ఇట్లు గలదు: **“కుజ్ మిన్ అమ్వాలిహిమ్ సదకాతిన్ తుతహ్హిర్‌హుమ్ వతు జక్కిహిమ్ బిహీ”** దానము వ్యక్తిత్వమును పరిశుద్ధ పరుచుటకు, హృదయము ఆలోచనలకు పవిత్రత నొసంగుటకు నిర్ణయించబడినది, పై ఫలితములు రానిచో మీ దానము, మీ హజ్ కేవలము ప్రదర్శనములే, కావున మీరు ప్రార్దనలు సలుపుము, ఉపవాస వ్రతమును నిర్వర్తించుము, దానములు చేయుము, హజ్ ఒనరించుము కాని వాటి ఫలితములు వచ్చినప్పుడు మాత్రమే అవి స్వీకరించ బడును. మీరు దౌష్ట్యమును, నిరాకరణను వదిలివేయుము. అల్లాహ్‌కు బయపడుము. అబద్దము, మోసము, దుర్మార్గము, జగడముల నుండి దూరముండుము. వ్యక్తిగత, జాతియ పరిశుద్దత, హృదయ పవిత్రత మీకు లభించవలెయును. ఈ ఫలితము కల్గని వానిని నేను నా సంఘము లోని వాడు కాడని నిర్ధారింతుననిరి. సారంశమును పొందుట అల్లాహ్ ఉద్దేశ్యమని ఇస్లాం ఏఒక్క ఆదేశము కూడ అవివేకముది కాదని, అల్లాహ్ కన్నులకు కనిపించడు గాని, హృదయమునకు కనిపించునని, అల్లాహ్‌ను చేతులతో స్పర్శించలేము కాని, ప్రేమా భిమానాలతో స్పర్శించగలమని పలికిరి. ధర్మ ఉద్దేశ్యము జ్ఞానవయవాలను అదుపు చేయుట కాదు, హృదయమును, ఆలోచనా సరళిని పరిశుద్ద పరుచుకొని అల్లాహ్‌ను దర్శించు శక్తులుద్భవించి అతనిని స్పర్శించగలిగి, అతని పిలుపును వినుటయేనని అనిరి. ఈ విషయములను సూచించుచు ఇస్లాం ప్రగతి కొరకు వీరు ఒక క్రొత్త మార్గమును చూపెను, ఫలితముగా ఒక చిన్నపాటి సంఘము, అదికూడ ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాధాన్యతనిచ్చు సంఘము ఏర్పడినది. ఇస్లామ్ ఆధ్యాత్మికా భివృద్ధికి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక ప్రభుత్వము కొరకు అన్ని రకాల త్యాగములకై సిద్దపడెను. ఎక్కడ ఒక చిన్న వ్యవస్థ, ఎక్కడ ముస్లిముల సమూహము? మీరిది ఆలోచించితిరా? ఇస్లామ్ ప్రచారము, ప్రగతి కొరకు ఈ చిన్న వ్యవస్థ చేయుచున్న కృషిలో వీరికంటే వేలరెట్లు అధికముగా నున్న ముస్లిములు ఈ సంఘమంతైన లేదా వీరు చేయుచున్న కృషిలో కనీసం నాల్గువ వంతైన చేయుచున్నారా? ఈ మార్పు ఎలా కల్గెను? అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అహ్మదియులను ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాముఖ్యతనిమ్మని ఆదేశించిరి, ఈ సత్యము అహ్మదియులకు తెలిసినప్పుడు వీరి ఆచరణలలోనే మార్పు కల్గినది. ఒక నిజమైన అహ్మదియుని ప్రార్దన, ఒక సామాన్య ముస్లిము ప్రార్దనలా కాదు. రూపము, వాక్యములు అవేఅయినను అహ్మదియుని ప్రార్దన, ప్రార్దనా నిమిత్తము సలుపును. అల్లాహ్‌తో సంబంధము పెంచుకొనుటకు సలుపును, మిగితావారు అల్లాహ్‌తో సంబంధమేర్పరచుటకు ప్రార్దనలు చేయుదురా? అని ప్రశ్నించవచ్చును. నా సమాధానము ఏనాటికి కాదు అనియే యుండును. ఎందుకనగా దురదృష్ఠము కొలది ముస్లిములలో నేడు అల్లాహ్‌తో సూటి సంబంధమేర్పడదనే భావము చోటుచేసుకున్నది. అల్లాహ్ ఇప్పుడు తన దాసులతో మాట్లాడడు, దాసుడు అల్లాహ్‌తో ఏ పనిని కూడ చేయించలేడను తప్పుడు భావన వారిలో ఉద్భవించినది. మీరే ఆలోచించుము. ఇట్టి ఆలోచనల మద్య ఆ శ్రద్ద ఎలా కల్గును. అల్లాహ్ సువార్త వాణిని తిరస్కరించు చున్నారు. అంతకు పూర్వము అల్లాహ్ సువార్త వాణి అవతరణను నమ్మువారుండిరి.ఇంతే కాదు అల్లాహ్ తమతో మాట్లాడునను వారుకూడ లేకపోలేదు. కాని శతాబ్దినుండి ముస్లిములు పూర్తిగా అల్లాహ్ సువార్త వాణి అవతరించదని నమ్మివున్నారు. ఇట్టి ప్రకటనను కొందరు ఉలమాలు అవిశ్వాసముగా నిర్ణయించిరి. అల్లాహ్ నాతో మాటలాడునని, నాతోనే కాకుండ నన్ను అనుసరించి, నా అడుగుజాడలో నడుచువానితో, నా బోధనను నమ్మి నా మార్గదర్శనమును స్వీకరించువానితో కూడ అల్లాహ్ మాట్లాడు నని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రపంచమునకు తెల్పెను. నిరంతరము వారు అల్లాహ్ మాటలను ప్రపంచమునకు తెలియజేసెను. తమ అనుయాయులను కూడ అల్లాహ్ యొక్క ఈ వరముల ప్రాప్తికి ప్రయత్నించుమని ప్రోత్సహించెను. ఒక ముస్లిం ఐదు పర్యాయములు అల్లాహ్‌తో ఇట్లు ప్రార్దించును. **“ఇహిది నస్సిరాతల్ ముస్తకీమ్ సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం”** ఓ అల్లాహ్! మాకు సత్పదము చూపుము. అది కూడ నీవు వరములు అవతరంపజేసిన వారి మార్గము. తెలుసుకొనుము.అనగా పూర్వపు ప్రవక్తలు, ఇతని ఈ యాచన శాశ్వితముగా వ్యర్దమయ్యేనా? ఇది సాధ్యమేనా? అల్లాహ్ పూర్వపు ప్రవక్తల కొరకు తెరిచిన మార్గమును తెరువడా? పూర్వపు ప్రవక్తలతో మాట్లడినట్లు ఇప్పుడు ఎవ్వరితోను మాట్లడడా? ఇది సంభవమేనా? ఇలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ముస్లిముల హృదయాలలో పేరుకొని పోయిన భావాలను దూరము చేసెను. ప్రతి అహ్మదీయుడని కాదుగాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉద్దేశమును పూర్తిగా అర్దము చేసుకొనిన వాడు కర్తవ్యముగా గాక అల్లాహ్‌తో ఏదో ఒకటి పొందుటకు, ఒక నవీన సంబంధము ఏర్పరుచు కొనుటకు ప్రార్దన చేయును. ఇట్టివాని ప్రార్దన, ఇతరుల ప్రార్దన సమానము కాదని తెలిసిపోవునని నేను చెప్పకమానను. అల్లాహ్‌తో సంబంధము ఏర్పరుచుకొను విషయములో వీరు ఇది కూడ తెల్పిరి. నా వాగ్దానాలను నమ్ముటకు అల్లాహ్ చాలా నిదర్శనములను చూపెను. నా నిదర్శనములను గూర్చి ఆలోచించుమని నేను అనను. కాని మీ అవసరము లేదనిగాని, మా తెలివి తప్పుడు నిర్ణయము చేయు అవకాశము లేదని మీరు భావించినచో మీరు నావిషయంలో అల్లాహ్‌తో ప్రార్దించుము. ఇతడు సత్యవాది అయినచో మాకు మార్గము , అసత్యవాది అయినచో మమ్ము ఇతనినుండి దూరము చేయుమని మార్గదర్శనమును యాచించుము. ఎవరైనను నిర్మల హృదయముతో పక్షపాత రహితముగా కొన్ని రోజులు ఈవిధమైన ప్రార్దన చేసినచో అల్లాహ్ తప్పక అతనికి సత్యమును తెల్పి మార్గదర్శనము చేయును. ఇలాంటి ప్రయత్నములు చేసి అల్లాహ్‌తో జ్ఞానము పొందినవారు వందలు, వేలసంఖ్యలో గలరు. ఇదొక గొప్ప నిదర్శనము. మానవుడు తమ నిర్ణయంలో తప్పుచేయగలడు కాని అల్లాహ్ తమ మార్గదర్శనములో తప్పుచేయలేడు గదా! తన సత్యమును గుర్తెరుగుటకు ఈవిధమైన నిర్ణయ పద్దతిని, ప్రవేశపెట్టు ఆవ్యక్తికి తన సత్యముపై ఎంత నమ్మకము గలదో ఊహించుము. ఒక అసత్యవాది తనను గూర్చి అల్లాహ్‌తో అడుగుమని అనగలడా! ఒక అసత్యవాది ఈవిధమైన నిర్ణయము అతనివైపే అగునని భావించగలడా? అల్లాహ్‌వైపు నుండి కానిచో ఇట్టి నిర్ణయపద్దతిని అవలంభించినచో తనకు విరుద్దముగా తానే డిగ్రి జారిచేయువాడగును. తనకాళ్ళపై తానే గొడ్డలి వేసుకొనిన వాడగును కదా! కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఎల్లప్పుడు ప్రపంచము ముందు “నేను వేల సంఖ్యలో నిదర్శనములు చూపించగలను ఈ నిదర్శనములు మిమ్ములను తృప్తిపరచనిచో నావిషయమును, నావ్యతిరేకుల విషయములను వదిలివేసి, నేను సత్యవాదినో, అసత్యవాదినో అల్లాహ్ సన్నిధిలో యాచించుము. అల్లాహ్ నన్ను అసత్యవాది అనినచో నిస్సందేహముగా నేను అసత్యవాదినే. కాని అల్లాహ్ నన్ను సత్యవాది అని నిర్ణయించినచో నన్ను మీరు స్వీకరించుటకు బదులు నిరాకరించుటకు కారణమేమి?

ఓ సోదరులారా! సరియగు నిర్ణయపద్దతిదే. వేలసంఖ్యలో దీనినుండి లాభము పొందిరి. ఈ నిర్ణయపద్దతిని అవలంభించు వారందరు దీనిని నుండి లాభము పొందగలరు. వీరు భావించు ప్రపంచము కన్న ధర్మ ప్రాధాన్యత వివేకము ఈనిర్ణయ పద్దతినందు గలదు. ప్రపంచ వస్తువులు చూపించుటకు కన్నులు, అర్దము చేసుకొనుటకు తెలివి, వస్తువులను చూపించుటకు సూర్యుడు, నక్షత్రములు పుట్టించిన అల్లాహ్, ఆధ్యాత్మిక మార్గదర్శనము చూపుటకు ఏదేని మార్గము నిర్ణయించక పోవడం సంభవమా? అనివారు పలికిరి. నిశ్చయముగా ఏవరైనను అతనిని ఆధ్యాత్మిక వస్తువులను చూచు కోరికను వెల్లడించినచో అల్లాహ్ అతని కొరకు మార్గమును చూపును. అతడు స్వయముగా పవిత్ర ఖురాన్ నందు ఇట్లునుడివెను. **“వల్లజీన జాహదూ ఫీన ల నహదియన్నహుం సుబులునా”** ఎవరైతె మమ్ములను కలుచుటకు ప్రయత్నించుదురో వారికి మేము తప్పక మార్గము చూపెదము.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz